# నిజం చెప్తాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 01-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:168 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## చైనాతో స్నేహమా?..

ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య ఆదివారం టియాంజిన్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిగిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. చైనా పట్ల మోదీ సర్కార్ అనుసరిస్తున్న మెతక వైఖరిని ఎండగడుతూ, దేశ భద్రత విషయంలో రాజీ పడుతున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేసింది. చైనా దూకుడుకు, బెదిరింపులకు తలొగ్గడమే భారత కొత్త భద్రతా విధానమా అని సూటిగా ప్రశ్నించింది.

### నెహ్రూ కలలుగన్న
# శాంతి ఒప్పందం

### భారత్-చైనా సంబంధాల్లో కీలక అధ్యాయం



**ఆగస్టు31,(నిజం చెప్తుతాం)** భారత్-చైనా సంబంధాల గురించి చర్చ వచ్చినప్పుడల్లా 'పంచశీల ఒప్పందం' ప్రస్తావనకు వస్తుంది. 'హిందీ-చీనీ భాయ్ భాయ్' నినాదాలతో స్నేహానికి ప్రతీకగా మొదలైన ఈ ఒప్పందం, చివరికి రెండు దేశాల మధ్య యుద్ధానికి దారితీయడం ఒక చారిత్రక విషాదం. సుమారు 70 ఏళ్ల క్రితం జరిగిన ఈ ఒప్పందం వెనుక ఎన్నో ఆశలు, రాజీలు, ఆ తర్వాత తీవ్ర పరిణామాలు ఉన్నాయి.చైనాలో నెహ్రూ చారిత్రక పర్యటన 1954లో అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చైనాలో పర్యటించారు.

# ఆసియా కప్ టెన్షన్

- టీమిండియా లీడ్ స్పాన్సర్‌షిప్ నుంచి డ్రీమ్11 ఆకస్మిక నిష్క్రమణ
- ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు కారణంగా మధ్యలోనే ముగిసిన ఒప్పందం



న్యూఢీల్లీ,ఆగస్టు31,(నిజం చెప్తుతాం) భారత క్రికెట్ జట్టు ప్రధాన స్పాన్సర్‌గా ఉన్న ప్రముఖ స్పోర్ట్స్-టెక్ సంస్థ డ్రీమ్11 అర్ధాంతరంగా వైదొలగడంతో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కొత్త స్పాన్సర్ కోసం వేట ముమ్మరం చేసింది. త్వరలో ఆసియా కప్ 2025 ప్రారంభం కానుండటంతో వీలైనంత త్వరగా కొత్త భాగస్వామిని ఖరారు చేయాలని బోర్డు తీవ్రంగా ప్రయత్నిస్తోంది.పార్లమెంటులో ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు ఆమోదం పొందడమే డ్రీమ్11 తమ ఒప్పందం నుంచి తప్పుకోవడానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.

### రాబోయే ఎన్నికల్లో 42% కోటా
# అమలు చేస్తాం

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సవరణ బిల్లులకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం



- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులు ఆమోదం
- అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య తీవ్ర వాగ్వాదం
- గత బీఆర్ఎస్ ప్రభుత్వ చట్టాలే అడ్డంకిగా మారాయన్న సీఎం రేవంత్
- కాంగ్రెస్ చిత్తశుద్ధిని ప్రశ్నించిన బీఆర్ఎస్ నేతలు
- రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న మార్చి నాటి బిల్లుల ప్రస్తావన

**హైదరాబాద్,ఆగస్టు31,(నిజం చెప్తుతాం)** తెలంగాణ స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 42 శాతం రిజర్వేషన్లు కల్పించే కీలక సవరణ బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ ఆదివారం ఆమోదం తెలిపింది. తీవ్ర వాదోపవాదాల నడుమ తెలంగాణ మున్సిపాలిటీల (మూడవ సవరణ) బిల్లు-2025, తెలంగాణ పంచాయతీరాజ్ (మూడవ సవరణ) బిల్లు-2025లను సభ వాయిస్ ఓటు ద్వారా ఆమోదించింది. ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం నడిచింది. అసెంబ్లీ సమావేశాల రెండో రోజున ప్రభుత్వం ఈ రెండు బిల్లులను సభ ముందుకు తెచ్చింది. స్థానిక సంస్థల్లో మొత్తం రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించి, బీసీలకు 42 శాతం కోటా కల్పించడమే ఈ బిల్లుల ముఖ్య ఉద్దేశం. చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వమే బీసీ రిజర్వేషన్ల పెంపునకు ప్రధాన అడ్డంకిగా మారిందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన పంచాయతీరాజ్ చట్టం-2018, మున్సిపాలిటీల చట్టం-2019 వల్లే రిజర్వేషన్లు 50 శాతానికి మించలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. బీసీల సాధికారతకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.



### అమెరికాకు వెళ్లే భారతీయుల సంఖ్యలో
# తగ్గుదల

- గతేడాదితో పోలిస్తే స్పష్టంగా కనిపిస్తున్న తగ్గిన పర్యాటకుల సంఖ్య
- ట్రంప్ కఠిన వీసా నిబంధనలే కారణం
- స్టడీ వీసాల విషయంలో ట్రంప్ ఆంక్షలతో విద్యార్థుల విముఖత

2లో




2లో

### మంత్రి నారా లోకేశ్‌కు మరో
# అరుదైన గౌరవం

- ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆహ్వానం
- స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావాలని పిలుపు
- ఆహ్వాన లేఖను పంపిన ఆస్ట్రేలియన్ హైకమిషన్

### బీసీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి
# చిత్తశుద్ధి లేదు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ నేత కేటీఆర్ సవాల్
- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టాలని డిమాండ్
- 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు కోసం పోరాడాలని పిలుపు
- తెలంగాణ సాధనలో కేసీఆర్ దీక్షను గుర్తు చేసిన కేటీఆర్
- బీసీ బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు అని స్పష్టీకరణ

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్,ఆగస్టు31,(నిజం చెప్తుతాం)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓ కీలక సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు కేంద్రం ఆమోదం పొందేందుకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఆదివారం శాసనసభలో పంచాయతీ రాజ్ సవరణ బిల్లుపై జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. "ప్రధానికి ఐదుసార్లు లేఖ రాశానని ముఖ్యమంత్రి చెబుతున్నారు. అపాయింట్‌మెంట్లు అడగడం కాదు, చిత్తశుద్ధిని చాటుకోవాలి. నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే, రేవంత్ రెడ్డి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ బిల్లు పాసయ్యే వరకు నిరవధిక నిరాహార దీక్షకు దిగాలి" అని కేటీఆర్ స్పష్టం చేశారు.గతంలో తెలంగాణ సాధన కోసం కేసీఆర్ ఢిల్లీ వెళ్లి, లక్ష్యం నెరవేరే వరకు తిరిగి రానని ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. "అదే తరహా పట్టుదలను రేవంత్ రెడ్డి కూడా ప్రదర్శించాలి. బీసీ బిల్లు సాధించే వరకు ఢిల్లీలోనే ఉండాలి" అని అన్నారు. 2004లోనే దేశంలో తొలిసారిగా ప్రత్యేక ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ కావాలని కేసీఆర్ డిమాండ్ చేశారని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన, చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపామని వివరించారు.బీసీ రిజర్వేషన్లపై ఐదుసార్లు మాట మార్చిన కాంగ్రెస్‌ను ప్రజలు ఎలా నమ్ముతారని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, పార్లమెంటులో రాజ్యాంగ సవరణ తీసుకురావాలని డిమాండ్ చేశారు. "42 శాతం బీసీ రిజర్వేషన్ల డిమాండ్‌కు మేము పూర్తిగా మద్దతు ఇస్తున్నాం. కానీ చట్టాలు లొసుగులు లేకుండా ఉండాలి. లేదంటే న్యాయ సమీక్షలో అవి నిలబడవు. కేవలం ప్రకటనలు కాదు, నిబద్ధత ముఖ్యం" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.2002లోనే బీసీ పాలసీని పార్టీ తరఫున తీసుకొచ్చిన నాయకుడని.. రాహుల్ గాంధీ కంటే ముందే కులగణన చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిందన్నారు. జనగణనతో పాటు కులగణన కోసం డిమాండ్ చేశారని.. శాసనసభలో ఎన్ని రాజకీయ విమర్శలు చేసినా, దీనిపై మన పరిధిలో లేదని అన్నారు. కానీ ఈ అంశం ముఖ్యమంత్రికి, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులకు తెలియదనుకోవడం లేదని, 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇరుక్కుపోయిందని.. అందుకే తమ పరిధిలో లేని అంశంపై చట్టం తీసుకువచ్చి బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఎంతమంది ఉంటే అంత ప్రాతినిధ్యం ఉండాలని రాహుల్ గాంధీ చెబుతున్నారని.. మరి ఎందుకు 42 శాతం రిజర్వేషన్ అంశాన్ని ఆయన పార్లమెంట్‌లో మాట్లాడడం లేదు..? అని మండిపడ్డారు. మార్చిలో బిల్లు పాస్ చేసిందానికి, దీనికి తేడా ఏమిటో ఇప్పుడు చెప్పండని.. అప్పుడు చేసిన దానికి, ఇప్పుడు చేసిందానికి తేడా ఏమిటి..? అప్పుడు చేయని రాష్ట్రపతి, గవర్నర్ ఇప్పుడు ఎలా చేస్తారు..? అని పేర్కొన్నారు.

### మున్సిపాలిటీల ఏర్పాటు
# ముఖ్యం కాదు



- ఎంత మేరకు అభివృద్ధి చేశాం అనేదే ముఖ్యం
- ఆనాడేమో కాంగ్రెస్ వస్తే ఉచితంగా ఎల్ఆర్ఎస్ అన్నారు.. ఇప్పుడేమో డబ్బులు కట్టాల్సిందేనని ప్రజల వద్ద వసూలు
- మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్: గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో పట్టణ ప్రగతి కింద నెలనెల మున్సిపాలిటీలకు డబ్బులు ఇచ్చే వాళ్ళమని మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అసెంబ్లీలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పట్టణ ప్రగతి నిధులు ఒక రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. ఆనాడేమో కాంగ్రెస్ వస్తే ఉచితంగా ఎల్ఆర్ఎస్ అన్నారు.. ఇప్పుడేమో డబ్బులు కట్టాల్సిందేనని ప్రజల వద్ద వసూలు చేస్తున్నారని తెలిపారు.



2లో

### ఉగ్రరూపం దాల్చిన
# గోదావరి..

- 48 అడుగులు దాటిన నీటిమట్టం
- రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు
- కల్యాణ కట్ట వరకు చేరిన వరద నీరు




### స్థానిక సమరానికి
# సర్వం సిద్ధం

- రెండో వారంలోనే నోటిఫికేషన్!
- మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకే ఎన్నికలు
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం
- సెప్టెంబరు 10 నాటికి తుది ఓటర్ల జాబితా ఖరారు

2లో

### సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం
# కొనసాగించాలి

### ఇక మనం పోటీదారులం కాదు, భాగస్వాములం

- ఎస్‌సీవో వేదికగా స్పష్టం చేసిన మోదీ, జిన్‌పింగ్
- ఎస్‌సీవో సదస్సు వేదికగా ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ భేటీ
- విభేదాలు వివాదాలుగా మారకూడదని ఇరు దేశాధినేతలు ఏకాభిప్రాయం
- ప్రజల మధ్య సంబంధాలను మరింత పెంచేందుకు అంగీకారం



ఆగస్టు31,(నిజం చెప్తుతాం) భారత్, చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సు సందర్భంగా చైనాలోని తియాంజిన్‌లో ఆదివారం భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలో ఇరు దేశాల మధ్య నెలకొన్న పలు కీలక అంశాలపై ఫలప్రదమైన చర్చలు జరిగాయి.

# ఎక్సలిసివే వరల్డ్ బుక్ ఆఫ్ అటెంప్ట్ -2025 అవార్డు అందుకున్న కొర్ర కిషన్ నాయక్

**- శ్రీ విఘ్నేశ్వర ఆర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎక్సలిసివే వరల్డ్ బుక్ అవార్డులు అందజేత**



డిండి ఆగష్టు 31 నిజంచెపుతాం:సమాజంలో సమాచార హక్కు చట్టం పై ప్రజలు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం మరింత పెరిగిందని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. హైదరాబాదులో శనివారం నాడు సుందరయ్య విజ్ఞాన కళాభవన్లో శ్రీ విఘ్నేశ్వర ఆర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఎక్సలిసివే వరల్డ్ బుక్ ఆఫ్ అటెంప్ట్ -2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ అడిషనల్ డీసీపీ తేజావత్ రామదాసు సినీ హీరోలు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా గుండ్లపల్లి (డిండి) మండలం కొత్త తండా కు చెందిన సమాచార హక్కు చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ చేసిన సేవలను గుర్తించి బ్రహ్మాండ సినిమా హీరో చేతుల మీదుగా ఎక్సలిసివే వరల్డ్ బుక్ ఆఫ్ అటెంప్ట్ -2025 అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఆర్.టి.ఐ సమాచార హక్కు చట్టం పై ప్రజలలో అవగాహన కల్పిస్తూ ప్రజల కోసమే రూపొందించబడిన ఆర్టిఐ పై ప్రజలలో మరింత మేలుకొలుపును పెంపొందించే దిశగా ముందుకు వెళుతున్న క్రమంలో ఇలాంటి అవార్డు ను అందించడం శుభ తరుణమని వారన్నారు. ఈ అవార్డు అందుకోవడంతోపాటు మరింత బాధ్యత పెరిగిందని ప్రజలు ప్రభుత్వం రూపొందించిన చట్టాలను వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరికి చట్టంలో ప్రశ్నించే అధికారం ఉందని ప్రజలు ప్రభుత్వ అధికారులు పనితీరులోనీ ప్రజల స్వంతమైన చట్టపరమైన అంశాలను ప్రజలు ఉపయోగించుకోవాలని వారు కోరారు. రానున్న రోజులలో సమాచార హక్కు చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో అవగాహన కొరకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయబోతున్నామని ప్రజలు సమాజం పట్ల బాధ్యత కలిగిన యువకులు ముందుకు రావాలని వారు తెలిపారు..

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారి హెడ్ కానిస్టేబుల్ భూపతి రెడ్డి సేవలు స్ఫూర్తివంతం - కల్వకుర్తి సీఐ నాగార్జున .



ఉరుకొండ మండల్ ఆగస్టు 31 నిజం చెపుతాంనాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ భూపతిరెడ్డి శాలువా,పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసిన కల్వకుర్తి సీఐ నాగార్జున .ఆదివారం ఊర్కొండ పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన కల్వకుర్తి సీఐ నాగార్జున ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు.ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. సుమారు 35 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన హెడ్ కానిస్టేబుల్ భూపతి రెడ్డి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు.పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు.ఈ కార్యక్రమంలో ఊరుకొండ ఎస్సై కృష్ణదేవరా.పోలీస్ సిబ్బంది.ఊర్కొండ మండల వివిధ పార్టీల నాయకులు. మీడియా మిత్రులు. ప్రజలు పాల్గొన్నారు.

# ఇల్లందు చెక్పోస్ట్ వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మని దగ్ధం



నిజం చెబుతాం ఇల్లందు రూరల్ ప్రజా ప్రతినిధి ఆగస్టు 31 ఇల్లందు మండలంలోని రొంపెడు చెక్పోస్ట్ సెంటర్ నందు బిజేపీ మండల అధ్యక్షులు భట్టు రమేష్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి తల్లిని దూషించిన రాహుల్ గాంధీ వైఖరికి నిరసనగా ఈ రోజు ఇల్లందు బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షలు భట్టు రమేష్ మాట్లాడుతూ మాతృమూర్తి అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ, స్త్రీ అంటే విలువ తెలియని అజ్ఞాని రాహుల్ వాక్యాలకు జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక పార్టీ నాయకత్వ హెూదాలో ఉండి ఓ మాతృమూర్తి అలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బానోత్ రమేష్, ఆంజనేయులు, చాట్ల కృష్ణ, రమేష్, యువమోర్చ అధ్యక్షులు రాహుల్ నేత, నాయకులు సందీప్, (పండు) నరసింహారెడ్డి, ప్రశాంత్, భజరందళ్ బొడ్డుపెల్లి అఖిల్, గోరక్షక్ సతీష్ నాయుడు, విశ్వహిందూ పరిషత్ జానకి రామ్, రజత్, నాగరాజు మరియు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..వా

# తెలంగాణలో స్థానిక సమరానికి సర్వం సిద్ధం

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమవుతోంది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాట్లను వేగవంతం చేసింది. సెప్టెంబరు రెండో వారంలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే, ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించి అనంతరం పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నట్లు సమాచారం.స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం గట్టి పట్టుదలతో ఉంది. ఇందుకు సంబంధించిన రెండు కీలక బిల్లులను అసెంబ్లీలో ఆమోదించిన తర్వాత, సోమ లేదా మంగళవారం నాటికి జీవో జారీ చేయనుంది. ప్రభుత్వం రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేస్తే, బీసీ స్థానాల కేటాయింపునకు తమకు వారం రోజుల సమయం అవసరమని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఈసీ) ప్రభుత్వానికి తెలియజేసినట్లు తెలిసింది. సెప్టెంబరు 30 లోపు ఎన్నికల ప్రక్రియను ముగించాలని హైకోర్టు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.మరోవైపు, ఎన్నికల సంఘం కూడా తన పనిని ముమ్మరం చేసింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్ల జాబితాను సెప్టెంబరు 10 నాటికి ప్రకటించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేశారు. దీని ప్రకారం, సెప్టెంబరు 6న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించి, 8వ తేదీన రాజకీయ పార్టీలతో సమావేశమై అభ్యంతరాలను స్వీకరిస్తారు. అనంతరం అన్ని పరిశీలనల తర్వాత 10న తుది జాబితాను ప్రకటిస్తారు.

# రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

**- రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం.. బిజెపి**



చర్ల ఆగస్టు 31( నిజం చెపుతాం) భారత ప్రధాని నరేంద్ర మోడీ తల్లిని దూషించిన రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని ఆదివారం బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ బిజెపి మండల అధ్యక్షులు నూపా రమేష్ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనరేంద్ర మోడీ తల్లిని దూషించిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీ వ్యాఖ్యలు కేవలం నరేంద్ర మోడీ తల్లిని మాత్రమే కాదు ఇది అందరి తల్లుల్ని అవమానించినట్లే గా భావిస్తున్నామని ఇది దేశంలో అందరు మహిళల నీ కించపరచడమే అన్నారు రాహుల్ వ్యాఖ్యలు మహిళలకు పట్ల ఆయనకి ఉన్న గౌరవం తెలియజేస్తుందని రాజకీయంగా మోడీజీని ఎదుర్కొనలేక చౌకుబారు వ్యాఖ్యలు మోడీజీ తల్లిని దూషించే నీచ స్థాయికి దిగజారిన రాహుల్ గాంధీ తక్షణమే మోడీజీకి మహిళలకి క్షమాపణ చెప్పాలని లేని యెడల మహిళలు ఎక్కడ రాహుల్ గాంధీని దేశంలో తిరగనివ్వరని హెచ్చరిస్తున్నాం ఆయనకు భయపడే ప్రసక్తే లేదు కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాన్ని ఎండగడతాం రాహుల్ క్షమాపణ చెప్పేవరకు పోరాటం ఆగదు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గునురి రమణ ప్రధాన కార్యదర్శి ఇర్ప సుబ్బారావు గారు మండల ఉపాధ్యక్షులు గంజి వెంకట్రావు గారు, కార్యదర్శులు కుప్ప మాధవరావు ముత్తారపు శ్రీనివాస్ చారి చింతూరి విశ్వనాథం, ప్రవీణ్, సంతోష్, బాబి, తదితరులు పాల్గొనడం జరిగినది.

# భద్రాచలం వద్ద ఉగ్రరూపం దాల్చిన గోదావరి

భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. ఈ ఉదయం 9 గంటల సమయానికి నీటిమట్టం 48 అడుగులు దాటడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. దీంతో ఏజెన్సీ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.వరద ప్రభావంతో స్నాన ఘట్టాల ప్రాంతంలోని మెట్లు, విద్యుత్ స్తంభాలు నీట మునిగాయి. పవిత్ర స్నానాలు ఆచరించే కల్యాణ కట్ట వరకు వరద నీరు చేరడంతో ఆ ప్రాంతమంతా జలమయమైంది. ఈ నేపథ్యంలో భక్తులు ఎవరూ నదిలోకి స్నానాలకు వెళ్లవద్దని అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.గోదావరి ఉధృతి కారణంగా తూరుబాక వద్ద ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరింది. దీంతో దుమ్ముగూడెం, చర్ల, వాజేడు, వెంకటాపురం వంటి నాలుగు మండలాలకు పూర్తిగా రాకపోకలు స్తంభించిపోయాయి. మరోవైపు, గోదావరి వరద పలు ఏజెన్సీ మండలాలను ముంచెత్తింది. వీఆర్ పురం, కూనవరం, చింతూరు మండలాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోయి జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. అధికారులు సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# మంత్రి నారా లోకేశ్ కు మరో అరుదైన గౌరవం

ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కు మరో అరుదైన గౌరవం దక్కింది. విద్యారంగంలో సంస్కరణల ద్వారా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు మంత్రి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి మంత్రికి ప్రత్యేక ఆహ్వానం అందింది. ప్రతిష్టాత్మక స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో పాల్గొనాలని మంత్రి లోకేశ్కు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఆహ్వాన లేఖను పంపారు. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రశంసించింది. ఈ మేరకు స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావాలని మంత్రి నారా లోకేశ్ ను కోరింది. గత 20 ఏళ్లలో భారత్ కు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు ఈ కార్యక్రమం ద్వారా ఆస్ట్రేలియాలో పర్యటించారని పేర్కొంది. 2001లో ప్రస్తుత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా ఇందులో పాల్గొన్నారని వెల్లడించింది.

# బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు

**- కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే పథకాలు మంత్రి పొంగులేటి చేస్తున్న అభివృద్ధి చూసి పార్టీలో చేరిక**



పాలేరు, ఆగస్టు 31( నిజం చెపుతాం న్యూస్)31-08-25 న నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురంగ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి 100 కుటుంబాలు రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలోకి వస్తున్న వారికి దయాకర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం లో పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు. పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, మహిళలకు ఉచిత బస్సు, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అనేక పథకాలు అమలు చేస్తుందని ఆయన అన్నారు. పార్టీలోకి వచ్చిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఆయన తెలిపారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు చేస్తున్న అభివృద్ధి తో రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు ఉంటాయని ఆయన అన్నారు. త్వరలో జరగనున్న స్థనిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం గా పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, కాంగ్రెస్ నాయకులు నర్సయ్య, బచ్చుకూరి నాగరాజు, నంబూరు రామారావు, షేక్ మస్తాన్ గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాకు వెళ్లే భారతీయుల సంఖ్యలో తగ్గుదల

అగ్రరాజ్యం అమెరికా పర్యటనకు వెళ్లే భారతీయుల సంఖ్య గణనీయంగా తగ్గిందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. 2021 తర్వాత.. అంటే దాదాపు పాతికేళ్ల తర్వాత ఈ తగ్గుదల నమోదు కావడం గమనార్హం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వీసా ఆంక్షలతో పైచదువుల కోసం అక్కడికి వెళ్లే భారత విద్యార్థుల సంఖ్య పడిపోయింది. ఇటీవలి రాజకీయ పరిణామాలు కూడా భారత పర్యాటకుల నిర్ణయంపై ప్రభావం చూపినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అమెరికా అంతర్జాతీయ పర్యటకుల మార్కెట్కు భారత్ నాలుగో అతిపెద్ద సోర్స్ కావడం గమనార్హం. అమెరికా టూరిజం శాఖ గణాంకాల ప్రకారం.. గతేడాది జూన్ లో 2.3 లక్షల మంది భారతీయులు అమెరికాను సందర్శించారు. ఈ ఏడాది జూన్ లో పర్యాటకుల సంఖ్య 8 శాతం తగ్గి, 2.1 లక్షలుగా నమోదైంది. జులైలోనూ 5.5 శాతం తగ్గుదల నమోదైంది. ట్రంప్ వీసా ఆంక్షల నేపథ్యంలో అమెరికాకు అంతర్జాతీయ ప్రయాణికుల రాక తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. మొత్తం సందర్శకుల్లో అమెరికాయేతర పౌరల రాక జూన్లో గతేడాదితో పోలిస్తే 6.2 శాతం తగ్గింది. ఇదే పరిస్థితి కొనసాగితే ట్రంప్ కఠిన వీసా నిబంధనలు బెడిసికొట్టాయని భావించాల్సి ఉంటుందని అమెరికా పర్యాటక రంగం దిగ్గజ సంస్థలు అభిప్రాయపడుతున్నాయి

# ఇందిరమ్మ ఇళ్లను పరీశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**- డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.**



పాలేరు, ఆగస్టు 31 ( నిజం చెపుతాం న్యూస్ )31.08.2025 ఖమ్మం జిల్లా,పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు లబ్ధిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తరువాత బీసీ బిల్లు పెడతామని చెప్పారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా బీసీ బిల్లు తీసుకొచ్చినప్పటికి బీజేపీ ప్రభుత్వం సహకరించట్లేదని ఆయన విమర్శించారు. శాసనసభ లో ఆనాడు ఉన్న కొన్ని చట్టాలను సవరణ చేసి 42 శాతం బీసీ బిల్లు ఆమోదింపజేయడం హర్షణీయం అని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు.

## - అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**- డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.**



పాలేరు, ఆగస్టు 31( నిజం చెపుతాం న్యూస్ )31.08.2025 ఖమ్మం జిల్లా,పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక విగ్రహం వద్ద రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# వినాయక నిమజ్జన ఊరేగింపుకి డీజేకి అనుమతులు లేవు

**- చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు సీఐ వడ్డేపల్లి మురళీ హెచ్చరిక**




పాలేరు, ఆగస్టు 31 ( నిజం చెపుతాం న్యూస్)మండల కేంద్రమైన ముదిగొండ తో పాటు మండల పరిధిలోని గ్రామాలలో వినాయక నిమజ్జనానికి డిజేకి ఎటువంటి అనుమతులు లేవని ఎవరైనా చట్టాన్ని వ్యతిరేకించి డీజేను పెడితే చట్టం పరమైన చర్యలు తప్పవని మండల సీఐ వడ్డేపల్లి మురళీ హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయకుని నిమజ్జన ఊరేగింపులో రాజకీయాలకు సంబంధించిన పాటలు గానీ, పెద్ద పెద్ద సౌండ్ బాక్సులతో ప్రజలకు ఇబ్బంది కలిగించిన, గొడవలు పెట్టుకున్న చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. నిమజ్జానికి కేటాయించిన సమయంలోనే మాత్రమే ఊరేగింపును ముగించుకొని నిమజ్జాన్ని ప్రశాంతంగా పూర్తి చేయాలని కోరారు. అత్యుత్సాహంతో అల్లర్లకు పాల్పడిన, బైకులతో రైసులు చేసిన, డీజేలను ఉపయోగించిన వెంటనే ఆ వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం ఊరేగింపు కొనసాగాలని మండలం మొత్తం పోలీస్ శాఖ పరిరక్షణలో ఉందని ప్రతి ఒక్కరు సహకరించాలని సిఐ మురళీ కొరారు.

# నిలకడగా ఉన్న గోదావరి వరద ఉద్రిక్తత..

**-ఊపిరి పీల్చుకున్న ప్రజలు..**

చర్ల ఆగస్టు 31( నిజం చెపుతాం) గోదావరి వరద ఉద్రిక్తత నిలకడగా ఉంది దీంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు ఆగస్టు నెలలో కురిసిన వర్షాలకు ఎగువనుండి వచ్చిన వరదలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 47. 90కి చేరడంతో అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు ఆదివారం సాయంత్రానికి వరద ఉధ్రిత కొంత నిల కడగా ఉండడంతో ప్రజలు పిలుచుకున్నారు తూరుబాక వద్ద కలవర్టు నిర్మాణాల ఉండడంతో అప్రొస్ రోడ్డు మునిగిపోయింది ప్రయాణికులు ములకపాడు అడ్డరోడ్డు నుండి. మారాయి గూడెం మీదుగా టాటా మ్యాజిక్.ఆటోల్లో. ప్రయాణికులు భద్రాచలం రాకపోకలు సాగిస్తున్నారు. తేగడ.



గుంపెనగుడెంవద్ద లోతట్టు వరి పొలాల్లో కి వరద చేరుకుంది వరదలో జాలర్లు చేపల వేట లో నిమగ్నమయ్యారు.

# గడపగడపకు భారతీయ జనతా పార్టీ పథకం

**గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం**

కేశంపేట ఆగస్టు 31 (నిజం చెపుతాం) కేశంపేట మండలంలోని పలు గ్రామాల్లో పోమాలపల్లి, తొమ్మిదిరేకుల, దేవునిగుడిత్తండా గ్రామంలో భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ చేసిన కార్యక్రమాలను, ప్రతి ఇంటికి కరపత్రాల పంపిణీ చేయడం జరిగింది. గ్రామాలలో నరేంద్ర మోడీ పేరు చెప్తేనే మహిళలు మరియు పేద కుటుంబ సభ్యులు నరేంద్ర మోడీ పై చాలా విశ్వాసంతో ఉండడం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపికి కచ్చితంగా కలిసి వచ్చే విషయమని తెలియజేస్తున్నారు.గ్రామీణ వికాసం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ప్రతి ఒక్క పథకం ప్రతి కుటుంబానికి చేరుతుందని భారతీయ జనతా పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మండల ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి, మండల ఉపాధ్యక్షులు కంచుకోట నరసింహులు, ఎస్టి మోర్చా నాయకులు రాజు నాయక్, మండల కార్యవర్గ సభ్యులు



జెట్టూరి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కుమారస్వామి గుప్తా, కృష్ణ యాదవ్,శ్రీనివాస్ గౌడ్, తొమ్మిదిరేకుల శక్తి కేంద్రం ఇన్చార్జ్ ఆకుల గోపాల్, బూత్ అధ్యక్షులు చాకలి మహేందర్, లాలమోని యాదగిరి, శ్రీరాములు నాయక్,మహేష్, శివ, రాజు, చింటూ, వంశీ, శివ,మరియు కార్యకర్తలు , మహిళలు పాల్గొన్నారు.

# యువతకు బాసటగా నవ భారత నిర్మాణ సమితి

సోమాజిగూడ, ఆగస్టు 31(నిజం చెప్తాం): యువత వివక్ష, అణిచివేతకు గురికాకుండా బాసటగా నిలిచేందుకే నవ భారత నిర్మాణ సమితి లక్ష్యమని నవ భారత నిర్మాణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజేష్ బాలస్వామి, వ్యవస్థాపక సభ్యులు పగడాల మహేష్ అన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకొని, యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఆదివారం రోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ యువత ధైర్యంగా ముందుకు వచ్చి , మీరు కోరుకొనే సమాజ నిర్మాణానికి పాటుపడాలని సూచించారు. సామాజికంగా,రాజకీయంగా, ఆర్థికంగా నిలబడే యువతకు నవ భారత నిర్మాణ సమితి అండగా ఉంటుందన్నారు. దేశంలో రాజకీయ పార్టీలు ప్రజలను ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయి తప్ప వారి అవసరాలను తీర్చేందుకు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు.దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తూ అందరికి సమానమైన అవకాశాలు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు రాజకీయాల్లో పెద్ద ఎత్తున యువతని భాగస్వామ్యం చేయాలని సమావేశంలో తీర్మానించినట్టు తెలిపారు. నవ భారత నిర్మాణ సమితి రాష్ట్రంలో అతి పెద్ద యవజన సంఘం గా ఎదగబోతుందని




ఆశాభావం వ్యక్తంచేశారు . సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అడ్వకేట్ దామోదర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నీ యువత ఏకతాటిపైకి వచ్చి రాజకీయంగా ముందుకు సాగాలన్నారు. మా సంస్థ భవిష్యత్లో అనేక కార్యక్రమాలు నిర్వించనున్నట్లు తెలిపారు, రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చిన అందులో పోటీ చేయాలని కోరారు, ఈ సమావేశం లో రఫీ ,విష్ణు , విజయ ఆనంద,వినోద్,రాజేష్, అజయ్, నవీన్,మహేష్ ,కృష్ణ, మరియు రాష్ట్ర కమిటీ, తదితరులు పాల్గొన్నారు

# నవోదయ - నీది ఇదేందయ్యా?

మాడ్గుల ఆగస్టు 31 (నిజం చెపుతాం):మండల కేంద్రంలో తాహాసిల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 15 సంవత్సరాల క్రితం మాడ్గుల రెవెన్యూ శివారు పరిధిలో సర్వే నెంబర్ 7 లో నవోదయ పాఠశాల నిర్వాహకులు ఉడుతల శ్రీనివాస్ 1:20 గుంటల వ్యవసాయ పొలాన్ని కొనుగోలు చేసి గ్రామపంచాయతీ అనుమతులు దేవుడేరుగు కానీ ఎలాంటి నిబంధనలు పట్టించుకోకుండా భారీ ఎత్తున పాఠశాల నిర్మాణాలు చేపట్టి ప్రస్తుతం గ్రామ పంచాయతీకి నామమాత్రపు పనులు చెల్లిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.ఏదైనా వ్యాపార పరంగా ఓ వ్యవస్థను ఏర్పాటు చేయాలంటే వ్యవసాయ పొలాన్ని నాలా కన్వర్షన్ చేయాలనే ప్రభుత్వ నిబంధన గత ఎన్నో యేండ్ల క్రితం నుండే ఉండేది.ఆ నిబంధనలు ఆ పాఠశాల నిర్వాహకులు తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా భారీ నిర్మాణాలు చేపట్టి విద్యాలయాన్ని కొనసాగించడం విడ్డూరంగా ఉందని గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు. నిర్మాణాలు చేపట్టడంతో పాటు గత 15 యేండ్ల నుండి విద్యా వ్యవస్థను కొనసాగిస్తూ కోట్ల రూపాయలను



పోగు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బంధంను సైతం వదలకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన నవోదయ పాఠశాల నిర్వాహకులపై సంబంధిత అధికారులు చర్య తీసుకుని దుర్వినియోగానికి గురైన సుమారు 4లక్షల రైతుబంధు నిధులను రికవరీ చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆ పాఠశాల విద్యా వ్యవస్థ పై మరో కథనంతో పాఠకుల ముందుకు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక







**- అధ్యక్షుడుగా" యారవ శ్రీనివాస్ ".**

**-ప్రధాన కార్యదర్శిగా షేక్ సత్తార్.**

**-కోశాధికారిగా గుంజ రవీందర్ .**

నేరేడుచర్ల, ఆగష్టు 31/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆదివారం సమావేశంలో (సిఐటియు అనుబంధం ) నూతన మండల అధ్యక్షుడిగా యారవ శ్రీనివాస్ప్రధాన కార్యదర్శిగా షేక్ సత్తార్, కోశాధికారిగ గుంజా రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ అధ్యక్షతన పూర్తి కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా పారేపల్లి శేఖర్ రావు,ముఖ్య సలహాదారులుగా షేక్ చిన్న ఖాజా వలి,నకిరేకంటి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా షేక్ షరీఫ్,తుడుం అజయ్ కుమార్,సహాయ కార్యదర్శులుగా షేక్ సైదా,పఠాన్ కరీముల్లా,గుంజ బిక్షం,సహాయ కోశాధికారిగా నీలా రామ్మూర్తి, ఆర్గనైజర్ గా బొమ్మ మట్టయ్య, సహాయ ఆర్గనైజర్ గా చింతల ఈశ్వరయ్య,కమిటీ సభ్యులుగా పటాన్ నాగుల్ మీరా,ఇంజమూరి వెంకన్న,సట్టు నాగరాజు,షేక్ రహీమ్ తుల్లా,షేక్ జానీ,మక్కల నాగమ్మ,జంపాల శ్రీనివాస్, నన్నేపంగ నరేష్,వేముల శివ,కుర్రి శ్రీను లను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ మాట్లాడుతూ... భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులందరూ భవన నిర్మాణ రంగాన్ని నమ్ముకొని జీవిస్తున్న కార్మికుల పెండింగ్ క్లైమ్లను తక్షణమే పరిష్కరించాలన్నారు.55 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని,పనిముట్ల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. వెల్ఫేర్ బోర్డు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా సంక్షేమ పథకాలను అందించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నిత్యం కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్,భవన %ఽ% ఇతర నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# గణనాథులను దర్శించుకుని అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్

అంబర్పేట్: ఆగస్టు 31( నిజం చెపుతాం ) ఈ సందర్భంగా కార్పొరేటర్ డివిజన్లోని వివిధ ప్రాంతాలలో అలీకేఫ్ వికార్ సెక్షన్ కాలనీలో, ప్రేమ్ నగర్ కమాన్ గల్లీలో,బాపు నగర్ లో,బాపునగర్ రామాలయం వీధిలో,అనంత రామ్ నగర్ కాలనీలో,న్యూ పటేల్ నగర్ లో,బాగ్ అంబర్ పెట్ లో పలు గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణనాధుల మండపం ముందు నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందిబిఆర్ఎస్ సీనియర్ నాయకులు రజనీకాంత్ గౌడ్ తనయుడు రిషికాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపానికి కార్పొరేటర్ ఆహ్వానం మేరకు అంబర్ పెట్ సిఐ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు పలు పార్టీల నాయకులు లవంగు



ఆంజనేయులు,గట్టయ్య,రామ్ చందర్ గుప్తా,ఓ వెంకటేష్ చౌదరి,మహేష్ ముదిరాజ్,అనిల్ రసమల, తిరుపతి,వెంకీ మామిడాల, వెంకటేష్,యాదగిరి, రుద్రయ్య,తిరుపతి, శ్రీశైలం,నరసింహ,హరీష్ మామిడాల,శంకర్ గౌడ్,సంతోష్ చారి,వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వానికి ప్రతీక వినాయక మండపాల్లో అన్నదాన సేవ

**- ఉత్తమ్ పద్మావతి నగర్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు-**



కోదాడ,ఆగష్టు 31( నిజం చెపుతాం ) కోదాడ పట్టణంలోని ఉత్తమ్ పద్మావతి నగర్ లో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఐదవ రోజున ఆదివారం మేడవరపు అశోక్ రావు,రాధిక దంపతులు, వారి కుమారుడు ఆదిత్య సహకారంతో పెద్ద ఎత్తున అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ ఉత్తమ్ పద్మావతి నగర్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక చవితికి స్థానిక ప్రజలు సహకారం మరువలేనిదని ఈ కార్యక్రమాన్ని ప్రతి యేటా చేస్తున్నామని భవిష్యత్తులో సైతం అందరి సహకారంతో కొనసాగిస్తామని సహకరించిన అన్న ప్రసాద వితరణ దాత అశోక్ రావు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కొంపల్లి మంగయ్య, శ్రీనివాస్ గౌడ్, వంగవీటి సురేష్, కొంబు శ్రీను, కొంపల్లి మంగయ్య, బాల్ రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాస్, సర్వయ్య, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్. ఆర్. కె . అపార్ట్మెంట్. గణపతి నవరాత్రులు ఉత్సవాలు..

**- మహిళల కుంకుమ పూజా కార్యక్రమం.**

నేరేడుచర్ల ఆగస్ట్ 31/నిజం చెపుతాం న్యూస్:మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ఆర్ కె రెసిడెన్సి నివాసుల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. వేద పండితులు ఇరువంటి శ్రీపాద శర్మ, సంతోష్ శర్మ లు శాస్త్రోక్తంగా సాంప్రదాయ రీతిలో మహిళలచే కుంకుమ పూజ చేయించారు. అమ్మవారికి కుంకుమను సమర్పించడం ద్వారా ఆమె ప్రసన్నరాలవుతుందని కోరిన వరాలను ప్రసాదిస్తుందని, శుభం,



సౌభాగ్యం సిద్ధిస్తుందని భక్తులు అత్యంత విశ్వాసంతో అధిక సంఖ్యలో మహిళలు కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్ ఆర్ కె రెసిడెన్సి అధ్యక్షులు బోనగిరి అంజయ్య, ఉత్సవ కమిటీ చిత్తనూరు రామకృష్ణ లు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు..

## జిల్లా బీజేపీ అధ్యక్షురాలు చల్ల.శ్రీలత రెడ్డి ముందస్తు హౌస్ అరెస్ట్

నేరేడుచర్ల, ఆగష్టు 31/నిజం చెపుతాం న్యూస్: తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు పిలుపు మేరకు, సూర్యాపేట జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడానికి బయలుదేరిన బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ని వారి స్వగృహం నందు కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు హౌస్ అరెస్టులు చేశారు ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు నాగిరెడ్డి, పాలకవీడు మండల అధ్యక్షుడు నరినాయక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సత్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు తాలూరి రమేష్, తాళ్ల నరేందర్ రెడ్డి, నేరేడుచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య తదితరులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది...



## గోపాలపురం గ్రామంలో సమస్యలపై పోరాటం

### - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దిగిబ్రహ్మాం

హుజూర్నగర్ మండలం ఆగస్టు 31 నిజం చెపూతాం న్యూస్ (రూరల్)

హుజూర్నగర్ మండలం గోపాలపురం గ్రామంలో ఈరోజు సిపిఎం పార్టీ సభ్యులు ఇంటిటి సర్వే నిర్వహించినారు ఈ సర్వేలో సిపిఎం జిల్లా పార్టీ కమిటీ సభ్యులు దిగి బ్రహ్మాం మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ మాట్లాడుతూ గ్రామాలను ప్రజా సమస్యలను పరిష్కరించలేక డబ్బు లేదని సాకుతూ అధికారులు చేతులెత్తేశారని ప్రత్యేక నిధులు కేటాయించి వార్డుల్లో బురద మయంగా ఉన్న రోడ్లు గుంటలను బాగు చేయాలని డిమాండ్ చేశారు ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించడం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు సిసి రోడ్లు వార్డులో డ్రైనేజీ లేక రోడ్లపై నీళ్లు ఆగి దోమలు విపరీతంగా ఉన్నాయని గ్రామాల్లో వీధిలైట్లు లేక ఇబ్బంది పడుతున్నారని డ్రైనేజీలు ఎప్పుడు తీసి నెల రోజులు అవుతుందని ఇంతవరకు చెత్త కుప్పలు ఎత్తలేదని ఇటీవల కురిసిన వర్షాలకు విపరీతంగా దోమలు వచ్చాయని గ్రామంలో దోమల మందు స్ప్రే చేయాలన్నారు గ్రామంలో కుక్కలు విపరీతంగా ఉండే పిల్లలను పెద్దలను కలుస్తున్నాయని గ్రామ ప్రజలు వాపోతున్నారు అలాగే గ్రామంలో కోతులు బెడద విపరీతంగా ఉందని



ఇంట్లో నుంచి బయటికి వెళ్దామంటే పిల్లలకు పెద్దలకు కోతులుకు భయపడాల్సి వస్తుంది నీళ్లు కూడా సక్రమంగా రావట్లేదని అన్నారు అధికారులు స్పందించి గ్రామంలో మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని పరిష్కరించుకుంటే పెద్ద ఎత్తున గ్రామ ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఇట్టి కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి సిద్దల వెంకటయ్య మండల కమిటీ సభ్యులు చందాల బిక్షం చి తిరుపతయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వినాయక చవితి ఉత్సవాల సంబరాలు





### - పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు, శోభయాత్రలు.

నేరేడుచర్ల, ఆగష్టు 31/నిజం చెపుతాం న్యూస్:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది. ప్రతి వీధిలో గణపతి మండపాలు వెలసి భక్తులను ఆకర్షించాయి. ఉదయం నుంచే భక్తులు మండపాల వద్దకు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పట్టణంలో ఆదివారం ఆర్కే కాంప్లెక్స్ వద్ద ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం ముందు వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తజనులు గణనాథుని ఆశీస్సులు పొందారు. జాన్ పహాడ్ రోడ్డు వెంకటరామా థియేటర్ రోడ్ నందు ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం మండపం దగ్గర ప్రగతి స్కూల్ దగ్గర, పోస్ట్ ఆఫీస్ బజార్ రంగారెడ్డి నగర్ లో , రాఘవేంద్ర కాలనీలో అన్నప్రసాదం పంపిణీ చేశారు. వేలాదిమంది ఆనందంగా అన్న ప్రసాదం స్వీకరించారు.సాయంత్రం అపార్ట్మెంట్ లోని శోభయాత్ర పాల్గొన్న అపార్ట్మెంట్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు శోభాయాత్రలు, భక్తి సంగీతం, హారతులు భక్తులను ఆ కట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలలో కొనతం చిన్న వెంకటరెడ్డి బచ్చల కూరి ప్రకాష్, నూకల సందీప్ రెడ్డి, కొణతం లచ్చిరెడ్డి ఇనపాల పిచ్చిరెడ్డి,వెంకట్ రెడ్డి,వెంపటి వెంకన్న, నా గండ్ల వెంకటేశ్వరరావు, మల్లేశ్వరరావు,నాగండ్ల శ్రీధర్, కందిబండ శ్రీనివాసరావు, లవ కుమార్, సతీష్, సుమంత్, భోగాల వెంకటరెడ్డి, నోముల నిరంజన్, ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, సైదిరెడ్డి,నాయక్, సత్యనారాయణ, చామకూరి వీరయ్య గౌడ్ , రమణారావు రాచకొండ శ్రీనివాస్ మచ్చ శ్రీను, కంది బండ నాగేశ్వరరావు, గుండా శ్రీను, హెూటల్ బాలకృష్ణ, బలగం రాము గణేష్ భక్తులు మహిళలు వినాయకఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## యువతకు బాసటగా నవ భారత నిర్మాణ సమితి

యువతకు బాసటగా నవ భారత నిర్మాణ సమితి సోమాజిగూడ, ఆగస్టు 31(నిజం చెప్తాం): యువత వివక్ష, అణిచివేతకు గురికాకుండా బాసటగా నిలిచేందుకే నవ భారత నిర్మాణ సమితి లక్ష్యమని నవ భారత నిర్మాణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజేష్ బాలస్వామి, వ్యవస్థాపక సభ్యులు పగడాల మహేష్ అన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకొని, యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఆదివారం రోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ యువత ధైర్యంగా ముందుకు వచ్చి , మీరు కోరుకొనే సమాజ నిర్మాణానికి పాటుపడాలని సూచించారు. సామాజికంగా,రాజకీయంగా, ఆర్థికంగా నిలబడే యువతకు నవ భారత నిర్మాణ సమితి అండగా ఉంటుందన్నారు. దేశంలో రాజకీయ పార్టీలు ప్రజలను ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయి తప్ప వారి అవసరాలను తీర్చేందుకు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు.దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తూ అందరికి



సమానమైన అవకాశాలు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో పెద్ద ఎత్తున యువతని భాగస్వామ్యం చేయాలని సమావేశంలో తీర్మానించినట్టు తెలిపారు. నవ భారత నిర్మాణ సమితి రాష్ట్రంలో అతి పెద్ద యవజన సంఘం గా ఎదగబోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు . సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అడ్వకేట్ దామోదర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నీ యువత ఏకతాటిపైకి వచ్చి రాజకీయంగా ముందుకు సాగాలన్నారు. మా సంస్థ భవిష్యత్లో అనేక కార్యక్రమాలు నిర్వించనున్నట్లు తెలిపారు, రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చిన అందులో పోటీ చేయాలని కోరారు, ఈ సమావేశం లో రఫీ ,విష్ణు , విజయ ఆనంద,వినోద్,రాజేష్, అజయ్, నవీన్,మహేష్ ,కృష్ణ, మరియు రాష్ట్ర కమిటీ, తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికల్లోపే నిరుద్యోగ నోటిఫికేషన్ వేయాలని సిపిఎం డిమాండ్

గరిడేపల్లి ఆగష్టు 31(నిజం చెపుతాం ) సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం కీతవారిగూడెం గ్రామంలో సుందరి భిక్షమయ్య భవన్లో జరిగినది. ఆదివారం రోజు జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కె యాకూబ్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లోపే నిరుద్యోగ నోటిఫికేషన్ వేయాలని డిమాండ్ చేశారు. నిధులు నియామకాల పేరుతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కానీ గత టిఆర్ఎస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగాల విషయంలో ఉపాధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆయన అన్నారు. ఇచ్చిన నోటిఫికేషన్ కూడా పేపర్ లీకేజీలు పరీక్షలు వాయిదా వేయటం కోర్టు వివాదాలు సృష్టించేలా ఉండడంతో నిరుద్యోగులు తీవ్ర ఆందోళనకు గురి అయ్యారని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే నిరుద్యోగ క్యాలెండర్ ఆవిష్కరణ చేసి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇంతవరకు యూత్ డిక్లరేషన్ ఇవ్వలేదని అన్నారు. నిరుద్యోగులంతా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం మాదిరిగానే నోటిఫికేషన్ల విషయంలో ఉదాసీనత సరైన కాదని అన్నారు. ప్రభుత్వ రైతులు పొందుతున్న ప్రైవేట్ కంపెనీలో యువతకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి దీన్ని విస్మరించారని ఆయన అన్నారు. వెంటనే ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్లో, ఆర్ అండ్ బి లలో ఖాళీ ఉన్న అన్నిటిని కూడా బర్తీ చేయాలని డిమాండ్ చేశారు.



వితంతు పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు 17 నెలల నుండి కొత్త పెన్షన్లు ఇంతవరకు ఈయకపోవడం బాధాకరమని అన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇవ్వలేదు. మీరు మూడు సంవత్సరాలుగా భర్తను కోల్పోయిన మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కొత్త పెన్షన్లు శాంక్షన్ చేయాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు ఎప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, మండల కమిటీ సభ్యులు బి అర్జున్, మండవ సైదులు, దోసపాటి భిక్షం, బీ శ్రీనివాస్, జుట్టు కొండ కలమ్మ, యానాల సోమయ్య పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

### - మండల విద్యాధికారి ఛత్రు నాయక్

గరిడేపల్లి ఆగష్టు 31(నిజం చెపుతాం)ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎంఈఓ హెచ్ఎం ఛత్రు నాయక్ అన్నారు. ఆదివారం రోజు గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో పనిచేస్తున్న ఎడవెల్లి బుచ్చిరెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బుచ్చిరెడ్డి చక్కని విద్యాబోధన అందించేవాడని పిల్లలతో మమేకమై విద్యాబుద్ధులు నేర్పే వాడని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారం అందించేవాడని ప్రభుత్వ నియమాల ప్రకారం ఏ ఉద్యోగికి అయినా రిటైర్మెంట్ తప్పదని అన్నారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎంఈఓ



సత్యనారాయణరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, బంధువులు పాల్గొన్నారు.

## ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

నాగారం ఆగస్టు 31. నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. వందలాదిమంది భక్తులు, గ్రామస్తులు, హాజరై భక్తిశ్రద్ధలతో ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులందరూ సంతోషంగా పాల్గొని గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మగుళ్ళ నరసింహస్వామి, బండి అజయ్, బండి అజయ్, మొగుళ్ల హరీష్, బండి లోకేష్, బండి సాయికుమార్, యూత్ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు సాధ్యం

నాగారం ఆగస్టు 31. నిజం చెపుతాం కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు ఇందిరమ్మ ఇల్లు సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కన్నెబోయిన వెంకట బిక్షం అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,తో నాగారం గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆదివారం లబ్ధిదారుల ముగ్గు పోసి, భూమి పూజ కార్యక్రమం నిర్వహించి, మాట్లాడారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికలు ఇచ్చిన హామీ మేరకు, మహాలక్ష్మి పథకం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత కరెంటు , సన్న బియ్యం, నూతన కార్డుల పంపిణీ, లక్షల వ్యయంతో బడుగు బలహీన వర్గ ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు కట్టించుటకు మంజూరు చేయడం కాంగ్రెస్



పార్టీ తోనే సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కడియం పరమేశ్వర్, పరశురాములు సైదులు వెంకన్న, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

## అన్నదానం ద్వారా వినాయక ఉత్సవాల్లో సమాజా ఐక్యత

### - గోపిరెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సేవలు అభినందనీయం-

కోదాడ,ఆగస్టు 31 ( నిజం చెపుతాం )గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు ఆదివారం కోదాడ పట్టణ గోపిరెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డి, ఎర్రవరం దేవాలయ చైర్మన్ నలజాల జగన్నాథం లు పాల్గొని మాట్లాడుతూ. గోపిరెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ వారి సేవలు అభినందనీయమని ప్రతి ఏటా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ఎటువంటి లోటు లేకుండా గణేశుని ఆశీస్సులతో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశుని ఆశీస్సులతో భక్తులందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ



కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రెడ్డిమల్ల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు రావెళ్ళ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బాడిషా రామారావు, కమిటీ సభ్యులు ఎర్ర సాని మహేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అంబురి వెంకటరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డ వెంకట రెడ్డి, గాయం బ్రహ్మానందరెడ్డి, పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, యర్ర సాని వెంకటరెడ్డి, పరిపూర్ణాచారి తదితరులు భక్తులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మాడ్గులలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

మాడ్గుల ఆగష్టు 31(నిజం చెపుతాం):భారత ప్రధాని నరేంద్ర మోదీ మాతృమూర్తి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం వంద సంవత్సరాల చరిత్ర అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీకి భావ్యం కాదని,ఇదేనా నీకు కాంగ్రెస్ పార్టీ నేర్పిన సంస్కృతి? ఇదేనా మీ సాంప్రదాయం అని ఆదివారం బిజెపి మండల అధ్యక్షుడు నల్లకాసుల పెద్దయ్య యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. నేరుగా మోదీని ఎదుర్కోలేక భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ మాతృమూర్తికి బహిరంగ క్షమాపణ చెప్పాలని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల ఉపాధ్యక్షులు ఎర్కలి కాటం గౌడ్,సిరగోని జంగయ్య, ఈర్లపల్లి మధు,మండల బిజెపి ప్రధాన కార్యదర్శిలు మెట్టు శ్రీనివాస్ గౌడ్, పేర్ల హరీష్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జమలాపురం రాము, కిషన్ , రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా మాజీ ఉపాధ్యక్షుడు పల్లేటి జగన్,



మాజీ మండల ప్రధాన కార్యదర్శి పాలకూర రఘుపతి గౌడ్, డి అశోక్, బీజేవైఎం యువ నాయకులు ఆది మల్ల గిరి,ఏర్పుల సైదులు, భూపేష్ చారి, మండల కార్యదర్శి విష్ణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# లంగర్ హౌస్ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం...





గండిపేట్, ఆగస్టు 31 (నిజం చెపుతాం): ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పై అనిచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీది లంగర్ హౌస్ లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఆదివారం గోల్కొండ, లంగర్ హౌస్ డివిజన్ల అధ్యక్షులు గంప సతీష్ కుమార్, డి. శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. చూన్ను భాయ్, అర్పణ కుమార్, భాస్కర్, శ్రీకాంత్, శ్రావణ్, శకుంతల, నితీష్, రామచందర్, వాసు తదితరులు దిష్టిబొమ్మ దగ్ధంలో పాల్గొన్నారు. వీరిని పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. అనంతరం మధ్యాహ్నం అరెస్టు చేసిన వారిని పోలీసులు సొంత పూచి కత్తుపై పోలీసులు విడుదల చేశారు.

# సెంటింగ్ అసోసియేషన్ వేలంలో రాజు 50 వేలకు లడ్డూను కొనుగోలు చేశారు

అంబర్పేట్, ఆగస్టు 31, (నిజం చెపుతాం ) ఈరోజు ప్రేమ్‌నగర్ సెంటింగ్ అసోసియేషన్‌లో వార్షి ఉత్సవాల సందర్భంగా ఒక ప్రత్యేకమైన మరియు ఉత్సాహభరితమైన సంప్రదాయంలో భారీ లడ్డూను ₹50 వేలకు వేలం వేశారు. అదృష్టవంతుడు (మరియు ఉ దారమైన) బిడ్డర్, కత్తెర రాజు పొందుతున్న రాజు, ప్రేక్షకుల నుండి హర్షధ్వానాలు పొందిన ఉత్కంఠభరితమైన బిడ్డింగ్ రౌండ్ తర్వాత బహుమతి పొందిన లడ్డు గెలుచుకున్నాడు.దాదాపు 6 కిలోల బరువున్న ఈ లడ్డూ, అసోసియేషన్ వార్షిక గణేష్ చతుర్థి వేడుకల్లో భాగం. వేలం నుండి వచ్చే ఆదాయం సమాజ సంక్షేమ కార్యక్రమాలు మరియు ఆలయ నిర్వహణకు నిధులు సమకూరుస్తుంది.విలేకరులతో మాట్లాడుతూ, రాజు మాట్లాడుతూ, “ఇది కేవలం లడ్డూ గురించి కాదు ఎ ఇది విశ్వాసం, సంప్రదాయం మరియు మా ఆలయానికి మద్దతు ఇవ్వడం గురించి. ఇందులో భాగమైనందుకు నేను గౌరవంగా భావిస్తున్నాను.”ఈ సంవత్సరం



లడ్డూ ఇటీవలి కాలంలో అత్యధిక మొత్తంలో ఒకటిగా వచ్చిందని అసోసియేషన్ అధికారులు ధృవీకరించారు, ఇది బలమైన సమాజ స్ఫూర్తిని మరియు భక్తిని ప్రదర్శిస్తుంది.ఈ లడ్డూను కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేస్తారు.

# వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీ లో భారీగా చేరికలు





**- మారబోయిన రవి యాదవ్.**

శేరిలింగంపల్లి, ఆగస్టు 31 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి మసీదబండ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో గోపినగర్ రమేశ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నాయకులు మారబోయిన రవి యాదవ్ సమక్షంలో భారీ ఎత్తున చేరికలు జరిగాయి.ఈ భారీ చేరికల అనంతరం మారబోయిన రవి యాదవ్ చేరిన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రమంతా కాంగ్రెస్ పార్టీ పాలన కంటే బి ఆర్ ఎస్ పార్టీ పాలన బాగుంది అని కితాబు ఇచ్చినారు. అందుకే ప్రతిపక్షం లో ఉన్న పార్టీ కీ ఇంతలా ఆదరణ లభించడం కేసీఆర్ పాలనా దక్షత కీ నిదర్శనం అని తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వం ఎల్లప్పుడు తోడుగా ఉంటుంది . మీరు నమ్మి ఓటేసిన నాయకులు మిమ్మల్ని వదిలేసి పోయిన మీరు అధైర్య పడాల్సిన అవసరం లేదు అని, మీకు శేరిలింగంపల్లిలో నేను అండగా నిలుస్తా అని, మాకు మీకు కెసిఆర్ , బి ఆర్ ఎస్ పార్టీ తోడుగా ఉంటుంది. పార్టీలు మారిన నాయకులతో మీరు లేకుంటా మమ్మల్ని నమ్మి మా వెంట వచ్చినందుకు మీకు ఎప్పుడు ఈ మారబోయిన రవి యాదవ్ తోడుగా ఉంటానని మాటిస్తున్నాను అని ఈ సందర్భంగా తెలిపారు.యువజనుల భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీలోనే ఉంది. శేర్లింగంపల్లి నియోజకవర్గంలో మరిన్ని యువజనులను బీఆర్ఎస్ పార్టీలో చేర్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తాము” అని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదములు.చేరిన యువజనులు తమ అభిప్రాయాల్లో “కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఉద్యోగాలు, భవిష్యత్తు ఇవ్వలేకపోయింది. బీఆర్ఎస్ పార్టీలో మాత్రమే యువజనుల భవిష్యత్తు ఉందని నమ్మకం. మారబోయిన రవి యాదవ్ నాయకత్వంలో మేము మా భవిష్యత్తును నిర్మించుకోవాలని అనిపిస్తోంది” అని తమ భావాలను వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కే ఎన్ రాములు, మల్లేష్ ముదిరాజ్, స్వామినాథన్, గడ్డం శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్,వెంకట్ రెడ్డి,సాయి నందన్ ముదిరాజ్,ప్రభాకర్ గౌడ్, కొండకల శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, మున్నా,పవన్, స్వామి, రమేష్, శ్రీను రవి, సందీప్, రాజు, హరిబాబు, మాధవ, సాయినాథ్, అభిషేక్, శ్రవణ్, పునీత, శ్రీనివాస్, రాహుల్,విమల, సురేష్, శ్రీనివాస్,సతీష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నాస్ పల్లిలో శివుడికి అభిషేకం

**- రేవంత్ మిత్రమండలి ఆధ్వర్యంలో...**

మాడ్గుల ఆగస్టు 31 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రానికి చెందిన అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్ సూదిని పద్మా రెడ్డి సతీమణి పారిజాతమ్మ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని అన్మాస్ పల్లి గ్రామంలో వీరాంజనేయ గుట్టపై



శివుడికి అభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి పారిజాతమ్మ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆ శివుడిని వేడుకొన్నారు.ఈ కార్యక్రమంలో అన్మాస్ పల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ కుమార్,మాడ్గుల మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మెక్తాల కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు నిర్మించాలి

**- రెండు తండాల ప్రజలు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డికి విజ్ఞప్తి..**

మాడ్గుల ఆగస్టు 31 నిజం చెపుతాం):మండల పరిధిలోని కోర్ర తండా,యాచారం మండలంలోని సర్రే తాండ రెండు మండలాల మధ్యన ఉన్న 3 కిలోమీటర్ల మేర గత కొన్ని యేండ్లుగా బీటీ రోడ్డుకు నోచుకోక రెండు తండాల ప్రజల రాకపోకలకు అసౌకర్యం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై గత కల్వకుర్తి ఎమ్మెల్యే మా పరిధిలోకి రాదని, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మా పరిధిలోకి రాదని ఆ ఇద్దరి ఎమ్మెల్యేల అవగాహన లోపం వల్లనే యేండ్లు గా బీటీ రోడ్డుకు నోచుకోలేదని రెండు తండాల గిరిజనులు ఆవేదనతో ఉన్నారు.ఈ విషయంపై కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ చూపి మాడ్గుల మండలంలోని కొర్ర తండా యాచారం మండలంలోని సర్రే



తండాల మధ్యన 3 కిలో మీటర్ల మేర మిగిలి ఉన్న బీటీ రోడ్ నిర్మించి తండావాసుల కష్టాలు తొలగించాలని ఆ తండాల గిరిజనలు వేడుకుంటున్నారు.

# షాద్ నగర్ స్థిరాస్తి వ్యాపారంలో అద్భుతాలు సృష్టించాలి..

**- ప్రముఖ సినీనటి రాశి**

షాద్ నగర్ ఆగస్టు 31 (నిజం చెపుతాం)బీ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు అత్యంత దగ్గలో అభివృద్ధి చెందుతున్న షాద్ నగర్ పట్టణంలో వెంచర్ల నిర్వహణ చాలా బాగుందని సినీనటి రాశి అన్నారు. పట్టణంలోని చౌడమ్మ గుట్ట సమీపంలో శ్రీ లక్ష్మీ బాలాజీ వెంచర్ ను ఆదివారం నటి రాశి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంచర్ నిర్వహణ చాలా బాగుందని, కొనుగోలు ఆదరణ పొందేలా నిర్వాహకులు సౌలభ్యాన్ని కల్పించాలని ఆమె సూచించారు. అభివృద్ధి చెందుతున్న షాద్ నగర్ లాంటి పట్టణాలలో ప్లాట్లను కొనుగోలు చేస్తే భవిష్యత్తులో మంచి లాభాలు ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఇక్కడి వారికి అందుబాటులో అన్ని సదుపాయాలతో, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఈ వెంచర్ ఏర్పాటు అయిందని ఆమె అన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సినీనటి రాశి వస్తున్నట్లు ప్రచారం జరగడంతో చాలామంది వెంచర్ వద్దకు చేరుకున్నారు. ఆమెతో సెల్ఫీలు దిగేందుకు పోటీలు పడ్డారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెను ఘనంగా సత్కరించారు. కొనుగోలుదారులకు అందుబాటులో ఉన్న ధరల్లో ప్లాట్లు అందజేస్తున్నామని,



నిబంధనలకు అనుగుణంగా ప్లాట్ల రూపకల్పన జరిగిందని ఈ సందర్భంగా వెంచర్ నిర్వాహకులు వెల్లడించారు. 46 ఎకరాల్లో 578 ప్లాట్లు ఈ వెంచర్ లో అందుబాటులో ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఒక్కో ప్లాటు 165 గజాలతో ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. శ్రీ లక్ష్మీ బాలాజీ టౌన్షిప్ నిర్వాహకులు శ్రీ రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వీరారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎల్కుర్తి శ్రీనివాస్, జీవీఎం గ్రూప్ మార్కెటింగ్ పార్ట్నర్ పిసి రావు, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాధులకు ఘనంగా పూజలు...

గండిపేట్, ఆగస్టు 31 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ లోని వాడవాడల గణనాధుల మండపాల లో భక్తులు విఘ్నేశ్వరునికి పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గణేష్ నవరాత్రులు పురస్కరించుకొని లంగర్ హౌస్ గొల్లబస్తీలో హనుమాన్ టెంపుల్ వద్ద ఏర్పాటుచేసిన గణపతి మండపంలో పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ అల్వాల ఇంద్రసేనారెడ్డి, పార్టీ



సీనియర్ నాయకులు పూర్ణచంద్రరావు, రవీందర్ రెడ్డి తోపాటు తదితరులు పెద్ద ఎత్తున గణనాధునికి పూజలు నిర్వహించారు. లంగర్ హౌస్ కాంతా అంజయ్య ప్రభు, సాయినాథ్ గౌడ్ పెన్షన్ పూరా లో గణేష్ మండపంలో గణనాధునికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సమక్షంలో బీఎమ్ఎస్ నుండి బీఆర్టీయూ యూనియన్ లోకి చేరిన కార్మికులు

సోమాజిగూడ, ఆగస్టు 31(నిజం చెప్తాం): బాలానగర్ లోని యంటీఏఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీ వద్ద భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్టీయూ) యూనియన్ అధ్యక్షులు %ఠ% మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బీఎమ్ఎస్ యూనియన్ నుండి బీఆర్టీయూ యూనియన్ లోకి వెంకట రామయ్య, ప్రతాప్ రెడ్డి, యాదిరెడ్డి, నాంచారయ్య, శ్రీనివాస్, తరాకృష్ణ, జనార్ధన్ రెడ్డి, కృష్ణ రెడ్డి తదితరులు చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ....యంటీఏఆర్ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి 359 మంది కార్మికులను పర్మనెంట్ చేసి, కార్మికులకు క్యాంటీన్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా కార్మికులకు బేసిక్ ను ముప్పై శాతం నుండి యాభై శాతం కు పెంచడం



జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంటీఏఆర్ కంపెనీ బీఆర్టీయూ యూనియన్ జనరల్ సెక్రటరీ మాయ రాజయ్య, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ సత్యప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ లు వెంకటేశ్వర రెడ్డి, సమ్మయ్య, రాయుడు యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పలు గణేష్ మండపాలను సందర్శించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, ఆగస్టు 31 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : –వినాయక చవితి పండుగను పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోగల రామయ్య నగర్, హుడా ట్రేడ్ సెంటర్, ఆదర్శ్ నగర్, నెహ్రూనగర్, గోపినగర్, శ్రీరామ్ నగర్ సీ బ్లాక్, సాగర సంఘం కమిటీ హాల్ లలో మరియు నల్లగండ్ల హుడా, నల్లగండ్ల చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ఆవరణలో పలు కాలనీల్లో, బస్తీలలో విగ్నేశ్వరుడి మండపాలను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు, అర్చకులు ఘన స్వాగతం పలికి శాలువాతో కార్పొరేటర్ ని ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ప్రతి ఒక్కరూ ఈకో ఫ్రెండ్లీ గణపయ్యను పెట్టి రాబోయే తరాలకు ఆదర్శంగా ఉండాలని కాంక్షించారు. ఆ విగ్నేశ్వరుడు ప్రజలందరికీ సుఖ సంతోషాలు, శాంతి సౌభాగ్యాలను ప్రసాదించాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, జనార్ధన్ రెడ్డి, లక్ష్మి నారాయణ గౌడ్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, నర్సింహా గౌడ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, శ్రీకాంత్ దేవులపల్లి, విజయందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నర్సింహా, సుభాష్, రమేష్, రంజిత్, రవికిరణ్, శంకర్ సింగ్, మహేందర్, షాకీర్, ఖాసీం, సాయి, విజయ్, నాందేవ్, గోపినగర్, నెహ్రూనగర్ యూత్ తదితర గణేష్ మండప ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా నూతన విద్యాశాఖ అధికారిని సన్మానించిన జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ సభ్యులు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 31 (నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా నియమితులైన దర్శనం.భోజన్నను ఆదివారం నిర్మల్ జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ సభ్యులు కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారితో విద్యహక్కు చట్టం అమలుపై మరియు పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. అందరి సమన్వయంతో నిర్మల్ జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్తాననీ పేర్కొన్నారు. అనంతరం జనరల్ సెక్రటరీ విజయ్ ప్రసాద్, నిర్మల్ మండల చైర్మన్ అజీజ్ సిద్ధిఖీ, మీడియా కన్వీనర్ రామ్ ప్రసాద్, జాయింట్ సెక్రటరీ శివాజీ గౌడ్ సభ్యులు నూతన విద్యాశాఖ అధికారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు



## బీజేపీ చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు డప్పు దత్త సాయి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 31 (నిజం చెపుతాం)భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాతృమూర్తి గురించి కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈ రోజు చిలుకానగర్ చౌరస్తా వద్ద బీజేపీ చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు డప్పు దత్త సాయి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం తర్వాత డప్పు దత్త సాయి మాట్లాడుతూ రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించి,దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా చేసిన ఈ అసభ్యకర వ్యాఖ్యలు సకరించేది లేదని, వెంటనే రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసాముఒక జాతీయ పార్టీకి నాయకుడైన వ్యక్తి ఇంత స్థాయి లేని మాటలు మాట్లాడటం కాంగ్రెస్ పార్టీ సిగ్గుచెట్టు అని స్పష్టం చేస్తూ, ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం చేయరాదని హెచ్చరించడం జరిగిందిఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు,డివిజన్ మాజీ




అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ సీనియర్ నాయకులు గోనె అంజయ్య,కావాలి నరసింహ కృష్ణ, మనోహర్ సునీల్ శివనందు, అశోక్, రాజు, ప్రవీణ్,కీర్తన్,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ద్రీష్టి బొమ్మను దగ్ధం చేసిన ఉప్పల్ బి జె పి నాయకులు

మేడ్చెల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఆగష్టు 31(నిజం చెపుతాం)బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు పిలుపుమేరకు ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రధాన రహదారి వెంకటేశ్వర టెంపుల్ కమాన్ వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం చేయడం జరిగింది.ఏదైతే కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ బీహార్ లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ దివంగత మాతృమూర్తి పై అనుచిత వ్యాఖ్యాలు చేసినందుకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మారినేని ఫణీంద్ర మాట్లాడుతూ రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న. వారు ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర మాజీ కన్వీనర్ పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ కోశాధికారి దువ్వల రమేష్ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్ సీనియర్ నాయకులు మీసాల జంగయ్య , చోలేటి బ్రహ్మాచారి , తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్



ఆడెపు రమేష్ ఆకుల రిషికేష్ గుండె పునీందర్ గురువయ్య వెంకట్, జయరాం, నిశాంత్, అరుణ్, రవితేజ, సాయి, రాజు అభిరామ్ అనిల్ రాము స్వామి నవీన్ తదితరులు పాల్గొన్నారు

## పీర్జాదిగూడలో వినాయక మండపాల సందర్శించిన తుంగతుర్తి రవి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 31 (నిజం చెపుతాం)పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు వినాయక మండపాలను సందర్శించి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుంగతుర్తి రవి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో పీర్జాదిగూడ అభివృద్ధి మరింత వేగంగా సాగాలి. యువత కూడా అభివృద్ధి పదం లో నడవాలని, పర్యావరణాన్ని కాపాడుతూ పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల వాసులు, యూత్ సభ్యులు, సంఘ ప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఉప్పల్ బాగయత్తు ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఐదవ రోజు వినాయక నిమజ్జనం

**- లడ్డు వేలం పాట ఒక్క లక్ష పది ఏడు వేలు పోటీలో లడ్డును దక్కించుకున్న సినీ నిర్మాత హీరో పంజల జైహింద్ గౌడ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 31 (నిజం చెపుతాం) హెచ్ఎండిఏ అవుట్ నందు నూతనంగా ఏర్పడిన ఉప్పల్ భగయ త్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం ఆదివారం నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలం వేయడం జరిగింది ఈ వేలంపాట పోటీలో సినీ నిర్మాత హీరో నవ సంఘర్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు పంజాల జైహింద్ గౌడ్ 1లక్ష 17వేలకు పాడి లడ్డు లడ్డును దక్కించుకున్నాడు ఈ సందర్భంగా ఉప్పల్ బాగయత్తు నూతన సంక్షేమ సంఘం సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేకల దయాసాగర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఈగ సంతోష్ ముదిరాజ్ బొమ్మల సుధాకర్ ట్రెజరర్ మరి పడగా రమాకాంత్ రెడ్డి స్పోర్ట్స్



సెక్రటరీ ఆకుల చంద్ర మోహన్ జాయింట్ సెక్రెటరీ కల్చరల్ సెక్రెటరీ చిర్ర సుమన్ శర్మ ప్రధాన సలహాదారులు షామీర్పేట వినోద్ రెడ్డి కమిటీ సభ్యులు కాలనీవాసులు వినాయక భక్త బృందము తదితరులు పాల్గొన్నారు,

## వ్యవసాయం మార్కెట్లో ప్యాడి డ్రైయర్, ప్యాడి క్లీనర్ ఏర్పాటు, అవగాహన సదస్సు

**- వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నేపూసల సీతారాములు**

పాలేరు, ఆగస్టు 31 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ లో ప్యాడీ డ్రైయర్,ప్యాడీ క్లినర్ పై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పాల్గొని మాట్లాడుతూ, వానాకాలంలో రైతులు వడ్లను ఎండబెట్టం కోసం ఇబ్బందులు పడకుండా డ్రై మిషన్ ద్వారా పచ్చి ధాన్యాన్ని త్వరగా డ్రై చేసుకోవచ్చు అని రైతు సోదర్లు కు వివరించ్చినారు. రైతు సోదరల కోసం మన తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతో ఈ డ్రై మిషన్ ను ఏర్పాటు చేయటం జరిగింది అని అన్నారు. రైతులు ఈ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడిఎం. హాలీమ్, సివిల్ సప్లయి ఆర్



ఐ. శ్రీలత, మార్కెట్ కమిటీ కార్యదర్శి, మార్కెట్ సూపర్వైజర్, ఏవో రాధా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు మార్కెట్ డైరెక్టర్ లు, కుక్కల హనుమంతరావు మరియు రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1 న జిల్లావ్యాప్తంగా జెండావిష్కరణల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

జనగాం జిల్లా ఆగస్టు 31( నిజ%శీ% చెపుతా%శీ):
% సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి పిలుపు సెప్టెంబర్ 1 న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ప్రారంభ సూచికగా జనగామ జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 1న పార్టీ జెండా ఆవిష్కరణలు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జోగు ప్రకాష్ సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి అధ్యక్షతన జరగగా కనకారెడ్డి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ వాయిదా పోరాట వారోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు అందులో భాగంగా జనగామ జిల్లాలో కడానిర్వహించడంజరుగుతుందన్నారు సెప్టెంబర్ 1 నుండి 17 వరకు వివిధ రూపాల్లో కార్యక్రమాలునిర్వహించడం జరుగుతుందన్నారు ముఖ్యఅతిథిగా సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ జెండా ఆవిష్కరణ ప్రారంభ కార్యక్రమానికి




సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ లింగాల గణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో పందిగోటి వెంకటయ్య గారి స్తూపం వద్ద జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభిస్తారని కనుక రెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమంలో
బొట్ల శేఖర్ బూడిద గోపి సుంచు విజేందర్ భూక్య చందు నాయక్ బొడ్డు కరుణాకర్ నరసింహ రమేష్
ఓద్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాతృమూర్తి పైన రాహుల్ గాంధీ చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం :

**- రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ**

బోనకల్ ఆగస్టు 31 నిజం చెపుతాం రాహుల్ గాంధీ బహిరంగంగా క్షమాపణ వెంటనే చెప్పాలి అంటూ భారతీయ జనతా పార్టీ బోనకల్ మండల నాయకులు డిమాండ్ చేశారు, మండల అధ్యక్షులు తాళ్లూరు మౌనిక ఆధ్వర్యంలో అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఖమ్మం టైగర్ మాజీ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాని స్థానిక



బోనకల్ ఎస్సై పి వెంకన్న అడ్డుకున్నారు అనంతరం రోడ్డుపై బైఠాయించిన బిజెపి రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ ని, నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు , మర్సకట్ల స్వర్ణాకర్, పాపట్ల రమేష్ , బోనకల్ మండలానికి చెందిన నాయకులు తాళ్లూరు సురేష్ జంపాల రవి కాలసాని పరశురాం, మరిదు పరశురాముడు, బంధం నాగేశ్వరావు, దొంతు బోయిన సురేష్, వజ్రాల మల్లాచారి , బెజవాడ నాగ శివాజీ, బల్లెపోగు నరేష్, తాళ్లూరు కిషోర్, ప్రవీణ్,లను కార్యకర్తల ను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరిలించారు,

## కిలాడి కమ్యూనిస్టు ఆగడాలను అడ్డుకోవాలి

**- రైతులను ప్రజలను ఇబ్బందులు గురి చేయడమే ఆయన లక్ష్యం**
**- సిపిఎం పార్టీని అడ్డుపెట్టుకొని మితిమీరుతున్న ఆగడాలు**

–గ్రామంలో సిపిఎం, మండలంలో టిఆర్ఎస్, జిల్లాలో కాంగ్రెస్ నాయకులతో సంప్రదింపులు చేయడం ఆయన నైజం

బోనకల్ ఆగస్టు 31:నిజం చెపుతాం మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన సిపిఎం నాయకుడైన కిలారి సురేష్ తన ధర్పాన్ని, గ్రామంలో తనకున్న వర్గాన్ని అడ్డుపెట్టుకొని ఆంధ్రాలో వ్యాపారం చేస్తూ సిపిఎం పార్టీని వారి అనుచర ఘనాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా సిపిఎం మండల కార్యదర్శి పదవి దక్కించుకొని గ్రామంలో తన మాట వినని వారిపై పలు అక్రమ కేసులు పెట్టడమే లక్ష్యంగా చేసుకున్నాడు. గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉండగా గ్రామంలో సిపిఎం గా చలామణి అవుతూ టిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుని సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోగా ఆ టిఆర్ఎస్ పార్టీకి చెందిన మధిర నియోజకవర్గ నేత లింగాల కమల్ రాజ్ తో ఇప్పటికీ నిత్య సంప్రదింపులు, కుట్రలు జరుపుతూ గ్రామంలో పలువురిపై కేసులు పెట్టించిన నైజం ఈ కిలాడి సురేష్ ది. గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆయన చేసిన ఆగడాలు అన్ని ఇన్ని కావు. గత ప్రభుత్వంలో మా గ్రామానికి చెందిన సంపసాల రామారావు పట్టా భూమిలో పంట కాలువ లేకపోయినా ఆనాటి అధికార పార్టీని అడ్డుపెట్టుకొని ఎన్ఎస్పి అధికారులను, పోలీస్ అధికారులను బెదిరించి అతనిపై సెక్షన్ 447, 427, 506 రెడ్ విత్ కేసులు పెట్టించి పి డి పి పి అనే చట్టాన్ని ఆనాటి అధికారాన్ని అడ్డుపెట్టుకొని అతన్ని నాలుగు సంవత్సరాలుగా కొత్తగూడెం కోర్టుకు తిప్పుతున్న చరిత్ర కిలారి సురేష్ టిఆర్ఎస్ నాయకులది. అదే కిలారి సురేష్ ఈనాడు అధికారాన్ని అడ్డు పెట్టుకొని గ్రామ కాంగ్రెస్ నాయకుడైన ఎర్రం శెట్టి సుబ్బారావు కేసులు పెడుతున్నాడని అనడం దౌర్భాగ్యం. ఇదే ఎర్రం శెట్టి సుబ్బారావు పై అనేక అక్రమ కేసులు ఆయన తన సొంత పొలంలోకి వెళితే ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టిన చరిత్ర ఇదే సిపిఎం గా పేరు చెప్పుకునే కిలాడి సురేష్ మరియు టిఆర్ఎస్ నాయకులది. కిలారి సురేష్ ఏ పార్టీ కి చెందిన వ్యక్తి అనే విషయాన్ని మా గ్రామ ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది.



గ్రామంలో సిపిఎం పార్టీ పేరు చెబుతూ టిఆర్ఎస్ నాయకుల ఇళ్లల్లో కూర్చొని సంప్రదింపులు జరుపుతూ, జిల్లా స్థాయికి వచ్చేసరికి ఏ పార్టీ అధికారం ఉంటే ఆ పార్టీకి చెందిన నాయకులతో తన సొంత పని పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా చర్చలు జరిపిన చరిత్ర ఈయనది. ఇటీవల ఎన్నో ఏళ్లుగా మా గ్రామ ప్రజల కల అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా గ్రామం నుండి నాగులవంచ వరకు మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సారధ్యంలో బీటీ రోడ్డు నిర్మిస్తుండగా దానికి కూడా అడ్డుపడే కుటిల రాజకీయం అతనిది. అభివృద్ధిలో భాగస్వామ్యమైన కొందరిపై అబండాలు, ఆరోపణలు చేయడం అంతిమంగా టిఆర్ఎస్ పార్టీకి లబ్ధిచే కోరడమే గ్రామస్థాయిలో ఆయన లక్ష్యం. అందులో భాగంగానే రోడ్డు పనులను అడ్డుకునేందుకు కొందరు రైతులు ఆయన అనుకూలమైన వ్యక్తులతోటి జెసిబిని ఏర్పాటు చేసి ప్రభుత్వ పనులను ఆటంకపరిచే విధంగా రోడ్డుకు కందకం తవ్వి కాంగ్రెస్ పార్టీకి చెందిన దారగాని నారాయణ పొలంలోకి వర్షపు నీటిని మళ్లించాడు. ఇందులో కూడా రాజకీయ కుట్రను అమలు చేశాడు. ఇలా ఒకటేమిటి ఆయన సొంత పంచాయతీని కూడా సొంత పార్టీ జిల్లా నాయకులను, మండల నాయకులను తప్పుదోవ పట్టించి పార్టీకి అంటగట్టి సమస్య సరిదిద్దుకునేందుకు ప్రయత్నాలు చేయడం ఆయన నైజాం. విలేకరుల సమావేశంలో రైతులు సంపసాల రామారావు, ధారగాని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం





**- పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్**

**-తాసిల్దార్ నరేష్ సిఐ నాగబాబు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఆగస్టు 31 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల లారీ ఒనర్స్ అసోసియేషన్ వారి ఘణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వాహంచు మహా అన్నదానం కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్, తహసీల్దార్ నరేష్, సీఐ నాగబాబు ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో 12 టైర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాల సత్యనారాయణ, 14 టైర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, సెక్రెటరీ లు సురేందర్ రెడ్డి, నాగభూషణం,తుపూడి శ్రీను మండల కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, యువజన నాయకులు పల్లం నాగేశ్వరరావు,తుపూడి గోవిందు తదితరులు పాల్గొన్నారు

# వోట్ చోర్ గద్దిచోడ్ ధర్నాకు వెళ్తున్న మహిళా కాంగ్రెస్ నేతల అరెస్ట్



ఆలేరు ఆగస్టు 31 (నిజం చెపుతాం) దేశంలో 65 లక్షల ఓట్లు చోరీ చేసి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలంటూ తెలంగాణ మహిళా కాంగ్రెస్ పిలుపు మేరకు నిర్వహించబోయే వోటు చోర్ గద్దిచోడ్ ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ మరియు వారి కార్యకర్తలను పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేసి ఆలేరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా నీలం పద్మ మాట్లాడుతూ దేశంలో ఓటర్ల హక్కులను హరించి బిజెపి ప్రభుత్వం గద్దె ఎక్కింది.అల్కా లాంబా పిలుపు మేరకు,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు పిలుపు ప్రకారం రాహుల్ గాంధీ పోరాటానికి సంఘీభావంగా ధర్నాకు వెళ్తుంటే పోలీసు వారు మమ్మల్ని అడ్డుకోవడం అన్యాయం,రాష్ట్ర వ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ నాయకులను హౌస్ అరెస్ట్ చేసి,పోలీస్ స్టేషన్‌లకు తరలించడం ఖండనీయని పేర్కొన్నారు.అలాగే బీహార్‌లో జరిగిన రాహుల్ గాంధీ యాత్ర సందర్భంగా ప్రియాంక గాంధీ,తేజస్వి యాదవ్ ఎటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని,అవి బిజెపి సృష్టించిన అపప్రధలు మాత్రమేనని స్పష్టం చేశారు.ఓటు చోరీ, ఎన్నికల సంస్కరణల వంటి ప్రధాన సమస్యలపై దృష్టి మరల్చేందుకు బిజెపి వ్యక్తిగత విమర్శలు చేసి రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుంటోంది.బిజెపి చౌకీదార్ చోరు హై అని దేశ ప్రజలు చెబుతున్నారు.ఓటర్ల హక్కులు,రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుంది అని నీలం పద్మ విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాలపు వనజ,మండల అధ్యక్షురాలు గాదపాక దీప,పట్టణ అధ్యక్షురాలు పాము అనిత,జిల్లా కార్యదర్శి పరంజ్యోతి,దూడల అనిత,పి.జ్యోతి,భానుమతి తదితరులు పాల్గొన్నారు.

# దిగజారుడు రాజకీయాన్ని బిజెపి నాయకులు మానుకోవాలి

**- బీహార్ లో రాహుల్ గాంధీ ప్రభంజనం చూసి బిజెపి భయపడుతోంది.**

**- బీహార్‌లోని ఓటర్ అధికార యాత్ర లో రాహుల్ గాంధీపై బిజెపి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. - బీపీ నాయక్**



బోనకల్ ఆగస్టు 31 నిజం చెపుతాం కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మకంగా సమకాలీనంగా మహిళా నాయకులకు ప్రముఖ స్థానం కల్పించిన పార్టీ అని అన్నారు. సరోజినీ నాయుడు, ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ,అంబికా సోని, మీరా కుమార్, సుస్మిత దేవ్, సెల్జా కుమారి, సుప్రియ సులే, దగ్గుబాటి పురందేశ్వరి, కిరణ్ బేడీ వంటి మహిళా నాయకులు పార్టీలో కీలక పాత్రలు పోషించారని గుర్తు చేశారు.బీహార్ దర్భంగాలో జరిగిన ఒక సంఘటనలో, ఒక వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ఆయన దివంగత తల్లి హీరా బెన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఒక వీడియో వైరల్ అయింది. ఈ సంఘటన సమయంలో రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, లేదా తేజస్వి యాదవ్ వేదికపై లేరని, స్థానిక కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ నౌషాద్ ఈ వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పారని బీపీ నాయక్ స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ స్త్రీలను గౌరవించే పార్టీ అని, బీజేపీ రాజకీయాలకు స్త్రీ లను ముందు వరసలో పెట్టే పార్టీ అని అన్నారు.ఈ సంఘటనకు రాహుల్ గాంధీని ముడిపెట్టడం సమంజసం కాదని, కాంగ్రెస్ నాయకులు ఆ వ్యక్తిని మందలించారని ఆయన తెలిపారు.-రాహుల్ గాంధీ మహిళలను గౌరవించే వ్యక్తిగా, సత్యం అహింసను పాటించే వ్యక్తిగా బీపీ నాయక్ పేర్కొన్నారు. ఓటర్ అధికార యాత్రకు బీహార్‌లో భారీ స్పందన లభిస్తోందని, ఈ యాత్ర ఓటు హక్కులను కాపాడటానికి మరియు ఎన్నికల సంఘం (%జుజ×%)తో కలిసి బిజెపి ఓట్ల చోరీకి పాల్పడుతోందన్న ఆరోపణలను ఎత్తిచూపడానికి జరుగుతోందని ఆయన అన్నారు. ఈ యాత్ర బీహార్‌లో 1,300 కిలోమీటర్లు, 25 జిల్లాల్లో సాగి, సెప్టెంబర్ 1న పాట్నాలో ముగుస్తుంది.బిజెపి ఈ సంఘటనను రాజకీయంగా వాడుకుని, రాహుల్ గాంధీ కీర్తి ప్రతిష్టలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తోందని, దిష్టిబొమ్మల నిరసనలు, హింసాత్మక చర్యలు చేస్తోందని బీపీ నాయక్ ఆరోపించారుబిజెపి నాయకులు ఈ "చెత్త రాజకీయాల"ను విడిచిపెట్టి, నీతీష్ కుమార్ ,బిజెపి ప్రభుత్వం బీహార్ ప్రజల కోసం ఏమి సాధించిందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# యూత్ కాంగ్రెస్ నాయకుని కుటుంబానికి పట్టణ కాంగ్రెస్ నాయకుల ఆర్థిక చేయూత



ఆత్మకూర్(ఎం) ఆగస్టు 31(నిజం చెపుతాం) మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలిమినేటి నర్సింహ తల్లి లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నర్సింహ కుటుంబానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యూ ఐ నాయకులు వాట్సాప్ గ్రూపుల ద్వారా సేకరించిన విరాళాల రూపంలో మొత్తం 40,000 రూపాయలను నర్సింహ కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల మహేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్ కుమార్, పట్టణ అధ్యక్షులు గుండెగాని కిరణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి యాస మురళి,ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్, మండల అధ్యక్షులు యాస సుభాష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు లోడి మహేష్, రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ పైల్ల దామోదర్ రెడ్డి నాయకులు జన్నాయికోడె యుగంధర్, రంగ స్వామి, ఉగ్గె నరేష్, ఎలగందుల సైదులు, ఆలేటి నరసింహ, మొలుగురి కరుణాకర్, యాస కిరణ్, రాచమల్ల కృష్ణ, బూడిద శేఖర్,పెద్దిటి అంజిరెడ్డి, తవిటి రాజు, వెలమకన్నె సత్యనారాయణ, దిగోజు నర్సింహ చారి, మొలుగు ఉపేందర్, పేరబయిన మధు, రాచమల్ల ప్రసాద్, చేపూరు సోమేశ్వర్ సాయి, ఎలిమినేటి రాజు, ఎలిమినేటి అభినయ్, కందడి మధు, ఎలిమినేటి పుల్లయ్య, ఎలిమినేటి పవన్ తదితరులు పాల్గొన్నారు

# ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం

**- జిల్లా అధ్యక్షుడిగా జిట్టగోని వెంకటేశం**



మునుగోడు ఆగస్టు 31(నిజం న్యూస్): ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం పర్యావరణ ఉద్యమసంస్థ నలగొండ జిల్లా అధ్యక్షుడిగా జిట్టగోని వెంకటేశం ను ఆదివారం ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం జీడిమెట్ల రవీందర్ రాష్ట్ర అధ్యక్షులు సలహాతోప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట నరసింహ చారి మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోనియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతూ సమాజ అభివృద్ధి కోసం సామాజిక సేవలను చేసే విధంగా కొనసాగాలని ఆయన సూచన చేశారు .ఈ సందర్భంగా జిట్టాగోని వెంకటేశం నియామకానికి సహకరించినవారికి ధన్యవాదాలు తెలిపారు వారి వెంట ఐతరాజు సత్యంతదితరులు పాల్గొన్నారు...

# టంగుటూరు కుమ్మర సంఘం ఎన్నిక ఏకగ్రీవం



ఆలేరు ఆగస్టు 31 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది.ఈ సమావేశానికి మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్,కో కన్వీనర్ కొరుటూరు ఉపేందర్, జివిలికపల్లి సత్యనారాయణ లు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని నడిపించారు.ఈ సందర్భంగా నూతన గ్రామశాఖ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఇందులో అధ్యక్షుడు నిడిగొండ ఆంజనేయులు,ఉపాధ్యక్షుడు: నిడిగొండ సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి దేవేందర్,కోశాధికారి ఆవునూరి సాయినాథ్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ మన కుమ్మరి సంఘం మన సంప్రదాయాలకు నిలయంగా ఉండాలి.ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది.యువతలోనేతృత్వ లక్షణాలను ప్రోత్సహించి,సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలి.కుల సంఘాన్ని మరింత బలోపేతం చేసి,గ్రామాభివృద్ధి,కుల ఐక్యత,యువత భవిష్యత్తుకు బాటలు వేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొరుటూరు సత్యనారాయణ,కందికొండ సాగర్,గంగదారి సత్తయ్య,గంగదారి మహేందర్,గంగదారి పరమేశ్వర్,సాయిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు గంగదారి పరమేష్,గంగదారి శ్రావణ్ కుమార్,కందికొండ మొగులయ్య,ఆవునూరి వెంకటయ్య,కొన్నే పురుషోత్తం,కొన్నే గోవిందం,నిడిగొండ వేణు,ఆవునూరి శ్రీనివాస్,కందికొండ శ్రీనివాస్,నిడిగొండ చిరంజీవి,మర్రిపల్లి ప్రవీణ్,కందికొండ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామశాఖ అధ్యక్షుని ఎన్నిక



వలిగొండ ఆగస్టు 31 (నిజం చెపుతాం) మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షునిగా కావటి నరేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కూరెళ్ళ దేవేందర్, ప్రధానకార్యదర్శి పీసరి వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సుధాకర్, పీసరి శ్రీనివాస్ రెడ్డి, నరహరి, మాజీ సర్పంచ్ కావటి మచ్చగిరి, జక్కుల వెంకన్న, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమం



సంస్థాన్ నారాయణపురం,అగస్టు31,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం వినాయక చవితి సందర్భంగా విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ లక్ష్మీ ప్రసన్న షాపింగ్ మాల్,బొడ్డుపల్లి కృష్ణ%-% పారిజాత,దంపతుల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విఘ్నేశ్వర స్వామి యొక్క నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం నైవేద్య ప్రసాదాలను భక్తులకు పంచి విగ్నేశ్వరుని నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన యొక్క కుమార్తె ప్రసన్న,మనోజ్ కుమార్,మోక్షిత్ కుమార్, షాపింగ్ మాల్ యొక్క సిబ్బంది తదితరులు,పాల్గొన్నారు.

# హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ని సన్మానించిన డిఎస్.మహేష్





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 31 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర,హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన అడ్వకేట్ జగన్ నేడు పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామం మా ఇంటికి వచ్చిన సందర్భంగా,శుభాకాంక్షలు తెలిపి, సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హైకోర్టు ఏజీపీ హంసు వర్మ, వనపర్తి జిల్లా కోర్టు ఏ జి పి లు, అనంతరాజు, మునగారి కృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులు,జగన్ కి సన్మానం చేయడం జరిగింది.

# అదుపు తప్పి కుంటలో పడిపోయిన ఆటో

**- ప్రమాదకరమైన రోడ్డు అనంతపూర్ తీగలపల్లి**



ఏదుల మండలం రిపోర్టర్ (నిజం చెప్పుతాం )ఆగస్టు 3ప్రమాదకరంగా అనంతపూర్ – తీగలపల్లి రోడ్ ఆటో అదుపుతప్పి కుంటలో పడిం దిస్వల్ప గాయాలతో బయటపడ్డ ముగ్గురు పిల్లలు ఇద్దరు పెద్దవాళ్లు ఏదుల ప్రజలు అనంతపూర్ ప్రజలు తీగలపల్లి ప్రజలు నైనా పెల్లి మైసమ్మ కాడికి వెళ్లే రహదారి ప్రతి సండే వెళ్లి దారి అధికారులు తొందర గాపట్టించుకోని ఈ రవాణా రోడ్డుబాగు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు

# దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఐదవ రోజు గణేష్ నిమర్జనం



ఏదుల మండలం రిపోర్టర్( నిజం చెపుతాం) ఆగస్టు 31 ఏదుల మండల కేంద్రంలో క్రింది దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఐదవ రోజు వినాయకుని నిమర్జనం కార్యక్రమంలో వినాయకుని భజన భక్తి శ్రద్ధలతో గ్రామ పెద్దలు గ్రామ యువకులు అమ్మలు అక్కలు పురవీధుల్లో ఊరేగింపు భక్తిశ్రద్ధలతో హరి భజన కోలాటం బొడ్డెమ్మలు నిమర్జనం చేయడం భక్తులందరూ పాల్గొనడంజరిగింది.

# సుద్దాలలో రాజకీయ చర్చ వేదిక...

***- స్థానిక సంస్థలు ఎన్నికలు, యువకుల పాత్ర అంశంపై సమావేశం:***



కోనరావపేట, ఆగస్టు 31, (నిజం చెపుతాం)కొనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో రానున్నటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో –యువకుల పాత్ర అనే అంశంపై సమావేశాన్ని గ్రామ యూత్ సంఘాలు ఆధ్వర్యములో ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి సభాధ్యక్షులుగా దొబ్బల ప్రవీణ్ కుమార్ వ్యవహరిస్తూ మూడు ప్రధాన అంశాలు ముందు ఉంచడం జరిగింది 1. రాజకీయాల్లో యువకులు వెనుక బాటు పడటడం 2. గ్రామాల అభివృద్ధి చర్యలు 3. ప్రలోభాలకు లొంగని (మద్యం– డబ్బు) యువతను సిద్ధం చేయడం అనే అంశాల పైన సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా గ్రామా యువకులు మాట్లాడుతూ, వారసత్వ రాజకీయాలు ఉన్నన్ని రోజులు వాటిని తిరస్కరించకుండా యువకులను రాజకీయాలకు రాలేరు అని అన్నారు, డబ్బులు ఉన్నవాడు రాజకీయం చేస్తూ యువతను మొత్తం మత్తుకు బానిస చేస్తున్నారని అన్నారు. గతంలో క్రీడ మైదానాలు ఉన్న చోట నేడు వెంచర్లు వెలియడం వల్ల, క్రీడాకారులు ఉన్నచోట నేడూ గంజాయి పెరగడం ఎందుకు ముఖ్య కారణమని అన్నారు. యువతను విద్యావంతులుగా చేయడం ద్వారా చెడు వ్యసనాల నుండి దురాం చేస్తూ, సమాజంలో ప్రతి అంశా పైన అవగాహన కలిగి ప్రశ్నించే గొంతులుగా తయారవుతారని అందు కోసం యువతను విద్య వైపు ప్రోత్సహించాలని అన్నారు, ఎన్నికలల్లో మద్యానికి డబ్బుకు లొంగకుండా పని చేయాలని, ఇదే గ్రామం నుండి శ్రీకారం చుట్టాలని యువకుల్లో చైతన్యం లేక ఐకృత లేక డబ్బు ఉన్నవాల్ల రాజకీయాలు, వారసత్వ రాజకీయాలు కొనసాగుతున్నాయని అందుకోసం యువత ఐక్యంగా ఉండి ప్రతి అంశం పైన చైతన్య వంతంగా పోరాడాలని అన్నారు. యువత రాజకీయాలకు వస్తానే గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తుందని సీసీ రోడ్ల నిర్మాణం మురికి కాలువల నిర్మాణం మంచినీటి సౌకర్యం వంటి చేయచ్చని, మద్యం వైపు వెళ్లకుండా క్రీడల వైపు రావాలంటే భవిష్యత్తులో సంవత్సరంలో గ్రామంలో మెగా టోర్నమెంట్లు నిర్వహిస్తూ యువతను ప్రోత్సహించాలని నిర్ణయించారు. రేపటి రోజుల్లో ప్రతి సమస్యపై ఇలాగే ఐక్యంగా ఉంటూ ముందుకు సాగుతూ పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు అంబోజ వెంకటేష్. కచ్చకాయల మహేష్, ఎర్రవెల్లి నాగరాజు మాసం సుమన్, దిలీప్, జనార్ధన్, దొబ్బల ప్రేమ్, కిరణ్, నరేష్, అరుణ్, కుంటెల్లి నాగరాజ్, కోరవేణి రంజిత్ సొంషెట్టి నగరాజ్, చిలువేరి కిషన్, బుర్ర రవితేజ, పల్లి ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, కుడుకల మధు, ఉరడి ప్రశాంత్,వెంకటేష్ యాదవ్ ,బొడ్డు మధు, ఆలువల అనిల్, కదాసు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బిసి లకు 42 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు అమలు



ఇల్లంతకుంట ఆగస్టు 31(నిజం చెపుతాం) అసెంబ్లీ రిజర్వేషన్లు కాప్ ఎత్తివేస్తూ బిసి లకు 42 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు బిల్లు ఆమోదించినందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి,లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కి మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ బిసి సమాజం తరపున హర్షం వ్యక్తం చేస్తున్నట్లు యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ తెలిపారు.

# మిత్ర సేన యూత్ నూతన కమిటీ ఎన్నిక



తంగళ్లపల్లి, ఆగస్టు 31, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామంలో మిత్ర సేన యూత్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా నూతన అధ్యక్షునిగా 8వ సారి బోనుగాని రంజిత్ ని ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షునిగా రాముల బాబు, కార్యదర్శి జెల్ల వెంకటేష్, ఉమ్మడి కార్యదర్శి బోనుగాని సంజిత్, క్యాషియర్ బొద్దుల అరవింద్, అకౌంట్స్ అజయ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు పరశురాములు, రాజు, తిరుపతి, రాజు, బాబు, బాలకిషన్, అంజిత్, కళ్యాణ్, శివ సాయి, రోహిత్, ఖాదర్, అభిలాష్, శివ, మహేష్, సాయి తేజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూత్ అధ్యక్షుడు రంజిత్ మాట్లాడుతూ గ్రామంలో మరిన్ని సేవ కార్యక్రమాలు చెపడతానని, యూత్ ని మరింత ఉన్నత స్థాయిలో నిలిపెందుకు కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.

# ఇంచార్జి ఒగ్గు రాజేశం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యాకర్తల సమావేశం



తంగళ్లపల్లి, ఆగస్టు 31 (నిజం చెపుతాం): తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసిన ఇంచార్జి ఒగ్గు రాజేశం, ఈ సందర్భంగా ఒగ్గు రాజేశం మాట్లాడుతూ, ఈ ఎలక్షన్స్ లో అందరం కలిసికట్టుగా పని చేసి బిఆర్ఎస్ పార్టీ ఎవరికీ టికెట్ ఇచ్చిన పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. గ్రామంలో ఎంపీటీసీ అభ్యర్థి కొరకు ప్రజల అభిప్రాయం స్వేకరిస్తూ, ప్రజల నుండి మంచి అభిప్రాయం వస్తున్నది అని అభిప్రాయం వ్యక్తం చేసారూ, ఇట్టి కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ మండల ప్రదాన కార్యదర్శి గణప మదన్ మోహన్ రెడ్డి,తాజా మాజి సర్పంచ్, గణప శివజ్యోతి, తాజామాజీ ఎంపీటీసీ బుస్స స్వప్న- లింగం, తాజా మాజీ ఉప సర్పంచ్ ధర్మారెడ్డి నాగరాజు, గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షుడు నక్క రవి, నాయకులు బుస్స లింగం,తంగళ్లపల్లి దేవయ్య, పెద్ది రాజు, రాగిపెల్లి కరుణాకర్, అమరగొండ ప్రభుదాస్, ధర్మారెడ్డి ప్రశాంత్, గణప మల్లారెడ్డి, గణప చంద్రయ్య గణప వెంకన్న, గనప జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

# హీరో మరియు హెూండా జెన్యూన్ స్పేర్ పార్ట్స్ షోరూం ప్రారంభోత్సవానికి, హాజరైన 2 వీలర్ మెకానిక్ అసోసియేషన్..

రామగుండం ఆగస్టు 31, (నిజం న్యూస్) స్థానిక ఎన్టిపిసి కృష్ణ నగర్ లో..కేడీసీసీ బ్యాంకు పక్కన,హీరో మరియు హెూండా ద్విచక్ర వాహనాల జెన్యూన్ స్పేర్ పార్ట్స్ షో రూమ్ ప్రారంభోత్సవానికి,2 వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీని ఆహ్వానించగా.. అసోసియేషన్ కమిటీ సభ్యులు వెళ్లి, ప్రారంభత్సవంలో పాల్గొని అక్కడ ఉన్నటువంటి టూవీలర్ వాహనాలకు సంబంధించినటువంటి వస్తువులను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో..టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు గణేష్, మెకానిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రెడ్డి రాజ్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ జాఫర్,బజాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మాతంగి శివరాజ్,కోశాధికారి సంజీవరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సత్యం, సమ్మిరెడ్డిలతో పాటువారాహి ఆటోమోటివ్స్ పార్టనర్స్,కూర



మహేశ్వర్ రెడ్డి(విజన్ టెక్నాలజీస్) ఎరెడ్డి వేణుమాధవ్ రెడ్డి,హెూండా షో రూమ్ మేనేజర్,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల మధ్యన చిచ్చు పెడుతున్న వారిని సస్పెండ్ చేయాలి

**- మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్**



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 31 నిజం న్యూస్ తెలంగాణ రాష్ట్రంలో సామరస్యంగా జీవిస్తున్న గిరిజన తెగల మధ్య ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ స్వయం బాబురావు చిచ్చు పెట్టాలని చూస్తున్నారని మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు విజయ్ నాయక్ తెలిపారు. దివంగత నేత ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలోని లంబాడీలను 1976లో పార్లమెంట్ చట్టం ద్వారా గిరిజన జాబితాలో చేర్చాలని ఉమ్మడి రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒకే భాష, ఒకే సంస్కృతి,ఒకే సంప్రదాయం, ఒకే జీవన విధానం,ఉన్న తెగలను ఒకే కేటగిరిలో చేర్చాలని 108/1976 పార్లమెంట్ చట్టం ద్వారా రాష్ట్రపతి గెజిట్ ద్వారా లంబాడి (బంజారా ,సుగాలి) లను గిరిజన జాబితాలో చేర్చాలని గుర్తు చేశారు. వాస్తవాలు తెలుసుకోకుండా కొంతమంది వారి స్వార్థపూరిత ఆలోచనలతో కుట్రలు చేస్తున్నారని వారిని వెంటనే మానుకోవాలని విజయ్ నాయక్ తెలిపారు. రాజకీయ లబ్ది కోరకు సామరస్యంగా జీవిస్తున్న గిరిజన తెగల మధ్యన విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఇలాంటివి మానుకోకపోతే రాబోయే రోజుల్లో లంబాడీల ఆగ్రహానికి లోనుకాక తప్పదని హెచ్చరించారు. విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , స్పందించాలని వారిపై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సుప్రీంకోర్టు పంపిచిన నోటీసుపై రాష్ట్ర ప్రభుత్వం ( లంబాడి, బంజారా) లను సానుకూలంగా స్పందించి వివరణ ఇవ్వాలని కోరారు.

# మహాధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలి

**- కీసర రమేష్ రెడ్డి పిఆర్టీయు మరిపెడ మండల అధ్యక్షులు**



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 31 నిజం న్యూస్ సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ పీఆర్టీ యూటీఎస్ రాష్ట్ర సంఘ పక్షాన నిర్వహిస్తున్న మహాధర్నకు మండలం నుండి ఉద్యోగ,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పి ఆర్ టి మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.రమేష్ రెడ్డి మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులందరికి వర్తింప చేయాలని పీఆర్టీయుటీఎస్ ఆధ్వర్యంలో పలుమార్లు ప్రభుత్వం, ఉన్నత విద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీపీఎస్ ను రద్దు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశామని అన్నారు.సీపీఎస్ అంతం పీఆర్టీయుటీఎస్ పంతం అనే నినాదంతో 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియామకమైన ఉద్యోగ,ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని చలో హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద మహాధర్నాకు మరిపెడ మండలం నుండి ఉపాధ్యాయులను అధిక సంఖ్యలో తరలించడానికి మరిపెడ మండల శాఖ పక్షాన బస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రేపు ఉదయం 6:30 గంటలకు స్థానిక మరిపెడ మండల విద్యా వనరుల కేంద్రం నుండి బస్సు ప్రారంభమవుతుందని తెలియజేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి,ఏ.ఐ.యఫ్.టి.ఓ సెక్రెటరీ జనరల్ సి.యల్,రోజ్ విచ్చేస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో పిఆర్టియు బాధ్యులు దోమల లింగయ్య, రాంమోహన్,సునీల్ కుమార్,దత్త ప్రసాద్,యాకయ్య ,గండి కరుణాకర్,గుర్రం వెంకన్న, వేముల శ్రీను,వేల్పుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# లోకల్ మనిషిని, ఆదరించండి..

**- సర్పంచ్ గా గెలిపించండి, సత్తా చూపెడతా వెంకన్న ప్రెస్ మీట్.**



ఆగస్టు 31, గార్ల, నిజం న్యూస్:–లోకల్ మనిషిని ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగినవాడిని, పార్టీల పేరుతో పోటీ చేయను, స్వతంత్ర అభ్యర్థి గానే పోటీ చేస్తా, నేను అనగా మొగిలి వెంకన్న ను. టిడిపి, టీఆర్ఎస్, కమ్యూనిస్టు, కాంగ్రెస్, అన్ని పార్టీల్లో పనిచేశాను. అన్ని విషయాలు చూశాను. నా వెనుక ఏ నాయకులు ఉండరూ. ప్రజలే నా నాయకులు, గతంలో రెండు సార్లు వార్డు మెంబర్ గా గెలిచి అనేక పనులు చేసి చూపెట్టాను. పేరుకు పేదవాడిని పనులు చేయడంలో పెద్దవాడిని. మేము ఏక లవ్యులం. మాట తిప్పం, గెలిస్తే మొదటగా యువతకు ఆటలు, గ్రౌండ్స్ ఇతరత్రా ప్రాధాన్యత కల్పిస్తాను. ఆ తదుపరి కోతుల బెడద, నియంత్రణ చర్యల కోసం, ముఖ్యంగా రోడ్లు సైడ్ డ్రైనేజీలు కొరకు నిత్యం కృషి చేస్తాను. గెలిస్తే నిజం ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాలు చేసి పరిష్కారం కొరకు కృషి చేస్తానని మొగిలి వెంకన్న తెలిపారు. అవినీతికి పాల్పడను. పాల్పడేవారికి ఏ మాత్రం అవకాశం ఇవ్వను. మండల కేంద్రమైన గార్ల మేజర్ పంచాయతీ కాబట్టి నిజాయితీతో ఓటు వేసి, మోసపు మాటలతో వాగ్దానాలతో స్థానిక ఎన్నికల్లో వచ్చే నాయకుల మాటలు వినకుండా చెవున పెట్టకుండా వెంకన్న ను గెలిపించాలని, ఆగస్టు 31 ఆదివారం నాడు అంబేద్కర్ భవనంలో సభ ఏర్పాటు చేసి అనేక విషయాలు వివరించారు. వెంకన్న తో పాటు విశ్వనాథం కాజా రాజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో లంబాడ, బంజారా, సుగాలిలపై దుష్ప్రచారం మానుకోవాలి

**- లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలు నాయక్**



తొర్రూరు ఆగస్టు 31(నిజం చెప్పుతాం)తెలంగాణలో ఎస్టీ జాబితా నుండి లంబాడి. బంజారా. సుగాలి కులాలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ స్వయం బాబురావు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఎస్టీ కులాల మీద కుట్రలు మానుకోవాలని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాటోత్ బాలు నాయక్ డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన తర్వాత లంబాడి. సుగాలి. బంజారా వర్గాలకు ఎస్టీ జాబితాలో కొనసాగించవలసిన అవసరం లేదని భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల రాజకీయ అవకాశవాదం కోసం పిటిషన్ వేశారని వారు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు రాష్ట్రాల కూడా భారతదేశంలో అంతర్భాగ రాష్ట్రాలేనని కలిసా అవగాహన లేని నాయకులు సోయం బాబురావు తెల్లం వెంకటరావు అని వారు పేర్కొన్నారు స్వాతంత్రం వచ్చినప్పటికీ నుంచి అదేవిధంగా రాజ్యాంగం అమల వచ్చిన 1950లో నుంచి ఆదివాసులు ఎస్టీ జాబితాలో కొనసాగుతూ మరి ఆనాడు దాదాపు 20 సంవత్సరాలు తర్వాత ఎస్టీ జాబితాలో చేర్చబడ్డారు లంబాడీల వల్ల హక్కులు కోల్పోయాం అని చెప్పడం వారి దివాళి కోరుతున్నాను నిదర్శనం అని బాలు నాయక్ అన్నారు. జీవో 3 ఏజెన్సీలో ఏరియాలో 100% ఏజెన్సీలకే ఉద్యోగాలు కల్పించే జీవో. మూడు సుప్రీంకోర్టు కొట్టి వేస్తే ఎన్నడూ కూడా ఈ ఆదివాసి ఎమ్మెల్యేలు పోరాడింది లేదన్నారు జీవో 3 పునర్దించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కానీ అటు కేంద్ర ప్రభుత్వానికి కానీ అటు సుప్రీంకోర్టులను గాని ఆశ్రమించింది లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం ఓటు వేసి 45 అసెంబ్లీలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కారకులైన లంబాడీలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలని కుట్రాలను కొంతమంది స్వార్థపరులు కుట్రపూర్తిగావారిస్తున్నారని. ఆయన అభివర్ణించారు. అటువంటి వారిపై కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ తీసుకోవాలని లేనిపక్షంలో లంబాడి బంజారా లు కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# ఎరుకల కుల అభివృద్ధికి నిధులు కేటాయించాలి



తొర్రూరు ఆగస్టు 31 (నిజం చెప్పుతాం) ఎరుకల అభివృద్ధికి పాలక మండలిని ఏర్పాటు చేసి రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చేయాలని ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు నడిగడ్డ శ్రీనివాస్ ఎరుకల అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి ఆగస్టు15న స్వాతంత్ర్యం వస్తే ఆదివాసి ఎరుకల ప్రజలకు మాత్రం ఆగస్టు 31న నిజమైన స్వాతంత్రం వచ్చిందన్నారు.2023లో జీవో ఎంఎస్ నెంబర్ 5 ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ ప్రకటించిన ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను నియమిస్తానని ప్రకటించి ఇంతవరకు నియమించలేదని అన్నారు.ఏకలవ్య చైర్మన్ పదవి ఎరుకల హక్కుల పోరాట సమితి ఉద్యమ నాయకులకు ఇస్తే ఇటు ప్రభుత్వానికి అటు నిజమైన నిరుపేద ఎరుకల ప్రజలకు న్యాయం జరుగుతుందని,ఆదివాసి ఎరుకల ప్రజల జనాభా దామాషా ప్రకారం రాజకీయ రంగాలలో ఎరుకలకు ప్రాధాన్యత కల్పించాలని,రాష్ట్రంలో సుమారు ఆదివాసి ఎరుకల కుటుంబాలు 50 వేలకు పైగా ఉన్నాయని, వారికి ఎలాంటి స్థిర ఆస్తులు లేక కులవృత్తిని కోల్పోయి పట్టణాలకు వలస వెళ్లి పాచి పనులు చేసుకుంటున్నారని,పేద ఎరుకలను గుర్తించి మూడు ఎకరాల వ్యవసాయ సాగుభూమి ఇవ్వాలని,2వ విడతలో ఇందిరమ్మ ఇల్లు రాజకీయాలకతీతంగా నిర్మించి ఆదుకోవాలన్నారు. ఎరుకల నిరుద్యోగ యువతకు బ్యాంకుతో సంబంధం లేకుండా నేరుగా 20 లక్షల రూపాయలు తగ్గకుండా లోన్ మంజూరు చేసి అభివృద్ధి పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం మండల అధ్యక్షుడు నడిగడ్డ సంపత్ ఎరుకల, పట్టణ అధ్యక్షుడు నడిగడ్డ సదానందం ఎరుకల, నాయకులు నడిగడ్డ సందీప్ ఎరుకల, నడిగడ్డ మధు ఎరుకల, నడిగడ్డ సురేష్, నడిగడ్డ యాకయ్య, సోమయ్య, నడిగడ్డ సాయి, అంజి, అంగడి దేవేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ యాదవ నగర్ లోని,వినాయక మండపానికి వెళ్లి దర్శనం చేసుకున్న సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్



రామగుండం ఆగస్టు 31,(నిజం న్యూస్) బస్తీ వాసులకు శుభాకాంక్షలు.గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం జనగామ లోని యాదవ నగర్ లో బస్తీ వాసులు వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకున్న సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్.ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాలను చాలా ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని, డివిజన్ ప్రజలందరికీ ఆరోగ్యాన్ని, సంతోషాలను కల్పించాలని ఆ దేవుడి దీవేనలు ఉండాలని కోరుకుంటూ బస్తీ వాసులకు నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో.. ఏఐటియుసి నాయకులు దోరగండ్ల మల్లయ్య,సిపిఐ గ్రామ కమిటి నాయకులు అర్కటి శ్రీనివాస్ తో పాటు,ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ సాధన ధ్యేయంగా ఇందిరాపార్కుకు తరలిరండి





గూడూరు ప్రతినిధి ఆగస్టు 31 నిజం చెబుతాం కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీం అమలులోకి వచ్చిన సెప్టెంబర్ 1వ తేదీ పెన్షన్ విద్రోహ దినాన్ని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదు నందలి ఇందిరాపార్క్ వద్ద రేపు నిర్వహిస్తున్న మహాధర్నా కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ గూడూరు మండల శాఖ అధ్యక్షులు శ్రీ సోనబోయిన రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సిపిఎస్ విధానం వల్ల ఉపాధ్యాయ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని తక్కువ సర్వీస్ తో రిటైర్డ్ అయిన ఉద్యోగులు రిటైర్మెంట్ పెన్షన్ లేనందువల్ల అప్పటివరకు జీతంతో కుటుంబాలను పోషించిన వారిని కుటుంబ సభ్యులు భారంగా భావిస్తుండడం చాలా బాధాకరమని, ఉద్యోగ ఉపాధ్యాయుల వేతనాలు స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టి, ఉద్యోగుల జీవితాన్ని స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులతో ముడి పెట్టి, ఉద్యోగుల రిటైర్మెంట్ అనంతర జీవితాన్ని ఒడిదుడుకులకు గురి చేయడం ఎంతో బాధాకరం ఇటువంటి స్టాక్ మార్కెట్ ఆధారిత కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని తక్షణమే రద్దుచేసి ఎన్నికల్లో భాగంగా పాత పెన్షన్ పునరుద్ధరిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీని అమలు పరచాలని కోరారు. సిపిఎస్ విధానం వలన ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి 30 సంవత్సరాల పాటు సేవలందించి అవసాన దశలో దుర్భర జీవితాలను గడుపుతుండడం అత్యంత ఆందోళనకర విషయమని తక్షణమే పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్తో పి ఆర్ టి యు టి ఎస్ (ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్) ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారి నాయకత్వంలో ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమంలో ఉద్యోగులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు %=% లక్ష్మ పతి, చింత బాలయ్య, పోనుక విజయ్, నీలం రమేష్, మనుగొండ రమేష్, తోగరు కమలాకర్ రెడ్డి, ఊక లక్ష్మయ్య, మనోహర్ జిల్లా మరియు మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మాన్ కి బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



జడ్చర్ల ఆగస్టు 31(నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు యాట రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 125వ మాన్ కి బాత్ ఎపిసోడ్ బూరుగుపల్లి గ్రామంలో 171బూతు లో మన్ కి బాత్ ప్రోగ్రాం వీక్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యట రామకృష్ణ మాజీ మండలాధ్యక్షులు రమేష్ జి మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి చక్కని మల్లేష్ యాదవ్ మండల ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్ బూరుగుపల్లి బూత్ అధ్యక్షులు రాధాకృష్ణ నాగరాజ్ మల్లేష్ భరత్ కుమార్ నక్క దశరథ్ రాజు కావలి శ్రీకాంత్ గొడుగు నరసింహులు కే శివకుమార్ ఎం శివకుమార్ కే భాస్కర్ కావాలి భాస్కర్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బీసీ లకు 42% రిజర్వేషన్ కల్పిస్తున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**- భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 31: భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్ బిసి ల రిజర్వేషన్ ల అమలుకు సంబందించిన గురించి మాట్లాడుతూ... అసెంబ్లీ రిజర్వేషన్లు కాప్ ఎత్తివేస్తూ బిసి లకు 42%శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు అమలు చేసినందుకు బిల్లు ఆమోదించిన నేపథ్యంలో వారిందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం 50 శాతం పరిమితి రిజర్వేషన్లు అమలు చేసి బీసీలకు అన్యాయం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్లు లో లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎలక్షన్ సందర్భంగా ఇచ్చిన వాగ్దానం నెరవేరుస్తున్నందుకు, అమలుపరుస్తున్నందున వారికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సీజన్ రోగాలకు పశువుల ఆసుపత్రి ద్వారా ఉచితంగా మందులు పంపిణీ చేయాలి

**- సిపిఐ ఎంఎల్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 31: భూపాలపల్లి జిల్లా, టేకుమట్ల మండలంలోని సోమనపల్లి గ్రామంలోని గొర్రెల కాపరులను యాదవులను కలిసిన సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ వారిని నేరుగా కలిసి వివరాలు తెలుసుకోవడం జరిగింది. ప్రతి వర్షాకాల సీజన్లో గొర్రెలకు మేకలకు నట్టల మందు పంపిణీ చేసేది సొల్లు రోగం కుంటుడు రోగం ప్రభుత్వ పశువుల ఆసుపత్రికి పోతే మందులు ఇచ్చేది కానీ ఇప్పుడు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిమోవిట్ ఇంజక్షన్ పశువుల కాళ్ల నొప్పులకు మంచిగా పని చేసేది దానిని ఇప్పుడు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఎక్కడ కూడా పంపిణీ చేసిన దాఖలాలు లేవన్నారు. నియోజకవర్గంలో ఉన్నటువంటి పశువుల ప్రభుత్వ ఆసుపత్రులు సక్రమంగా పనిచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు హాస్పిటల్ కి పోయిన పశువుల కాపరులకు ప్రైవేటు మెడికల్ స్టోర్స్ కు మందులు రాస్తున్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సినటువంటి నట్టల మందులు రావడం లేదు అంటున్నారు. తక్షణమే ప్రభుత్వం పశువులకు సంబంధించిన సీజన్ వ్యాధులకు నట్టల మందు ఇతర రోగాలకు మందులు పంపిణీ చేయాలని డిమాండ్ చేసారు. ఆసుపత్రులకు విధులకు రాకుండా నిర్లక్ష్యం చేస్తున్న డాక్టర్స్ పై చర్య తీసుకోవాలి జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులు నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రభుత్వ పశువుల ఆసుపత్రులను సందర్శించి పూర్తి పరిశీలన చేసి విధులకు రాకుండా పశువుల కాపరులకు అందుబాటులో ఉండకుండా నిర్లక్ష్యం చేస్తున్న వైద్య సిబ్బందిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం తక్షణమే ప్రభుత్వము నుండి రావలసిన నట్టల మందు ఇతర రోగాలకు సంబంధించినటువంటి మందులను సకాలంలో అందుబాటులో ఉంచి పశువుల కాపరులను పశువుల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం లేకపోతే పూర్తిస్థాయిలో పశువుల కాపర్లను సమీకరించి ఆందోళన చేస్తామని తెలియజేస్తాం అన్నారు.ఈ కార్యక్రమం లో సిక్కుల సదయ్య, రవీందర్, రాజమల్లు పాల్గొన్నారు

## పంచవేద విద్యా మందిర్‌లో ఘనంగా వినాయక నిమర్జనం



జడ్చర్ల ఆగస్టు 30 (నిజం చెపుతాం) వినాయక నిమర్జనం కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు గణేశుని వద్ద స్పెల్ బీ ప్రోగ్రాం నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేసినట్లు ప్రిన్సిపాల్ హరికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థులు ,పాఠశాల అధ్యాపక బృందం ఉత్సాహంగా పాల్గొన్నారు. పాటల తో గణేశుని నిమజ్జనం చేశారు విద్యార్థులు గణేశుని ఆట పాటలతో ఎంతో చక్కగా జరుపుకోవడం జరిగింది

# జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి

**- ఆర్ బి ఎస్ కె ఔషధాధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి.సంజీవ్ నాయక**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 31(నిజం న్యూస్)జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని తెలంగాణ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల రాష్ట్ర నాయకుడు, ఆర్ బి ఎస్ కె ఔషధాధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి.సంజీవ్ నాయక్ వినతిపత్రాన్ని తెలంగాణ ఉద్యోగ సమాఖ్య అధ్యక్షుడు మారం జగదీశ్వర్, కార్యదర్శి ఏలూరు శ్రీనివాసరావుకు అందజేశారు.సెప్టెంబర్ రెండవ తేదీన జరగబోయే ఉద్యోగ సమాఖ్య%-%ప్రభుత్వ చర్చలలో ఆరోగ్య మిషన్ ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రికి చేరవేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా డాక్టర్ సంజీవ్ నాయక్ మాట్లాడుతూ ం ఆరోగ్య మిషన్ ఉద్యోగులందరినీ పదవిలో క్రమబద్ధీకరించాలి, సమాన పనికి సమాన వేతనం కల్పించాలి, ప్రతి ఒక్కరికీ ఆరోగ్య బీమా కార్డు ఇవ్వాలి, వేతన సవరణతో పాటు పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి, మహిళలకు వంద ఎనభై రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆయన చెప్పినట్టు ఈ సమస్యలు పరిష్కారమైతే వేలాది మంది ఆరోగ్య మిషన్ ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని అన్నారు.

# మావోడి పెళ్లి షార్ట్ ఫిలిం షూటింగ్

జడ్చర్ల ఆగస్టు 31 (నిజం చెపుతాం) జడ్చర్ల మండల కేంద్రంలోని అవ్వా న్ పల్లి శివాలయంలో ఎస్ఆర్ఎఫ్ క్రియేషన్స్ బ్యానర్ పై,నిర్మాత షరీఫ్ నిర్మిస్తున్న, మావోడి పెళ్లి షార్ట్ ఫిలిం, జహీర్ డైరెక్షన్లో షూటింగ్ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి, ఈ షార్ట్ ఫిలింలో, వెంకీ రొంపెల్లి, విజయలక్ష్మి హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు, డిఓపి, శంకర్ ఎమ్మెస్, మేకప్ మెన్, యనమల్ల రమేష్, సెకండ్ కెమెరామెన్, రవితేజ, గేయ రచయిత బూరుగుపల్లి కృష్ణ యాదవ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు. షార్ట్ ఫిలిం షూటింగ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి, కృష్ణ యాదవ్ మాట్లాడుతూ సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చిన తర్వాతమధ్యవర్తులను నమ్మి మోసపోకుండా టాలెంటు ఉన్న యువతి యువకులు షార్ట్ ఫిలిం ల ద్వారా తమ ప్రతిభను చాటుకోవడం అభినందనీయమని గ్రామీణ స్థాయి కళాకారులు జాతీయ



స్థాయికి ఎదగాలని ఆయన అభిలాషించారు. షార్ట్ ఫిలిం ల ద్వారా, మన సంస్కృతి సంప్రదాయాలను, మానవ విలువలను చాటి చెప్పాలని దర్శకనిర్మాత నటీనటులను కోరారు,

# ఘనం గా సామూహిక పూజ అన్నదాన కార్యక్రమము

తొర్రూరు ఆగస్టు 31 (నిజం చెప్పుతాం) గణేష్ కమిటీ అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో గణపతి నవ రాత్రి ఉత్సవాలు భాగం గా ఘనం గా సామూహిక పూజ,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ.,గణేష్ అసోసియేషన్ 6 వ వార్షికోత్సవ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భం గా నిత్యా ప్రసాదం,నిత్య లక్ష్మీ గణపతి హెూమం (నవ-రాత్రులు) నిర్వహిస్తున్నా మన్నారు.గత ఆరు సంవత్సరాలు గా పర్యావరణాన్ని కాపాడాలని ముఖ్య ఉద్దేశం తో మట్టి గణపతి ని ప్రతిష్టిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమం లో మహిళ లు,భక్తులు,కమిటీ ఆధ్వర్యం లో పూజ లో పాల్గొన్నారు.గణపతి పూజ కు ముఖ్య అతిధి గా వచ్చిన మాజీ జడ్ పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్ వివాహ వార్షికోత్సవ సందర్భం గా ఘన సన్మానం చేయడం జరిగింది.ఆనంతరం అక్కడికి వచ్చిన 200 మంది కి గారె వీరస్వామి-మధన కుటుంబ సభ్యుల ఆధ్వర్యం లో మహా అన్నదాన కార్యక్రమం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు,జి వరస్వామి,మదన,రాజు,శివసాయి,ఉ మ,రాజు,కిరణ్,జి.యాకయ్య,జి.నర్సయ్య,అనిల్,నందు,రాములమ్మ,భాగ్యమ్మ,రాములమ్మ,పద్మ,యశోద,పద్మ,సాయిరాం,శోభ,భరత్,సునిత,





పద్మ,సౌందర్య,బాబురావు,ముత్తమ్మ,రమేష్,పద్మ,శివాజీ,మహేష్,సాయి ంలు,రాజ్ కుమార్,తదితరులు,పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం నూతన నియోజకవర్గ మండల కమిటీల నియామకం

**- జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ఆగష్టు 31(నిజం న్యూస్)వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండల కేంద్రంలో మండల ఇంచార్జ్ చెన్నూరి రవి, మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ జిల్లాలో మండలాల వారీగా నూతన కమిటీల నియామకంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గం లోని చెన్నారావుపేట మండల కమిటీని ఎన్నుకుకోవడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కూడా అన్ని మండలాల్లో బీసీల బలోపేతం కోసం ఉత్సాహంగా పని చేసే వారికి అవకాశాలు కల్పిస్తామని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా చెన్నూరి రవి, జిల్లా కార్యదర్శిగా కొడగాని రాజీరు, నర్సంపేట డివిజన్ యూత్ అధ్యక్షునిగా చెట్టబోయిన రఘు లతో పాటు చెన్నారావుపేట మండల నూతన కమిటీని ఎన్నుకుకోవడం జరిగిందని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. మండల నూతన అధ్యక్షుడిగా బర్ల యాకయ్య, ఉపాధ్యక్షులుగా పులి రమేష్, ముత్యం చేరాలు,



ప్రధాన కార్యదర్శిగా చామంతుల రమేష్, కార్యదర్శిగా గొర్రె నవీన్, మండల కార్మిక సంఘం అధ్యక్షునిగా బండి వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షునిగా బోనగిరి శరత్, ఉపాధ్యక్షుడిగా ఎగితి రాము, ప్రధాన కార్యదర్శి గా దాసరి రాము లను ఎన్నుకుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగెం రమేష్, బీసీ జిల్లా నాయకులు మరుపల వీరస్వామి, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముంజ లక్ష్మి, కారుపోతు శ్రీదేవి, మీరాల కుమారస్వామి, కంచ యాదగిరి, కుండెడు మల్లేష్, మీరాల వెంకన్న, గుర్రం రవి, బుర్ర సుదర్శన్ గౌడ్, చీకటి నందు, జంపాల నవీన్, పొలిశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై.. భగ్గుమన్న బిజెపి శ్రేణులు.

**- మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం..**

బయ్యారం:ఆగస్టు.31.(నిజం చెపుతాం)కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఐసిసి సభ్యులు రాహుల్ గాంధీ భారత ప్రధాని నరేంద్ర మోడి ఆయన మాతృమూర్తిపై శుక్రవారం బీహార్లో జరిగిన ఒక సభలో చేసిన అనుచిత వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ నాయకులు భగ్గుమన్నారు.ఆదివారం బయ్యారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ బయ్యారం బస్టాండ్ సెంటర్ లో దగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశ పార్లమెంట్ లో ప్రతిపక్ష పార్టీ నేతగా ఉండి,బీహార్ లో దొంగ ఓట్లు అంటూ ఒక దొంగ యాత్ర చేస్తున్నారని శ్రీనివాస్ తీవ్రంగా దుయ్యబట్టారు.బీహార్ యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ ఒక సదస్సులో మాట్లాడుతూ మోది తల్లి హీరాబెన్ గురించి అనుచిత వ్యాఖ్యలు చెయ్యడం మహిళలోకాన్ని మొత్తాన్ని కించపర్చినట్లేనని,ఆ వ్యాఖ్యలు దేశంలోని మాతృమూర్తులందరిని బాధించాయని వెంటనే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తాను చేసిన వ్యాఖ్యలను వెనెక్కి తీసుకుని, దేశంలోని మహిళ జాతికి క్షమాపణలు చెప్పాలని బిజెపి పార్టీ నాయకులు డిమాండ్ చేసారు.భారతదేశంలో మోడి సుపరిపాలనకు దేశ ప్రజల నుండి ప్రపంచ దేశాల నుండి వస్తున్న ఆదారణను చూసి,కాంగ్రెస్ పార్టీ



నేతలు,ఆ పార్టీ అధిష్టానం జీర్ణించుకోలేకపోతున్నారని తుమ్మల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేసారు. మోడి ప్రభుత్వంపై ఏ ఒక్క చిన్న తప్పునైన మోడీ పాలనలో వేలెత్తి చూపలేని ఆయోమయ పరిస్థితుల్లో జన్మనిచ్చిన తల్లులపై బహిరంగ సభల్లో మాట్లాడడం వారి స్థాయికి తగ్గ పనికాదని అన్నారు. రాజకీయంలో ఇలాంటి వ్యాఖ్యలు సరైనవి కావన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆకుల వెంకటేశ్వర్లు,కురియాల చంద్రయ్య, లక్ష్మిపతి,దాసరి క్రాంతి,నాద్దునూరి మంగమ్మ,బీజ్జా కనకయ్య,వన్నం రామారావు,మేడే ఉపేంద్ర,పృథ్వి భరత్,మహేష్,విగ్నేష్,అడపు జై, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

గూడూరు ప్రతినిధి ఆగస్టు 31 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు రసమల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ దేశ ప్రధాని అని చూడకుండా వారి అమ్మ ని రాహుల్ గాంధీ అసభ్య పదజాలంతో మాట్లాడటాని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో..జిల్లా ఉపాధ్యక్షులు చేలుపురి వెంకన్న ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాంబాబు నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు మే రెడ్డి సురేందర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు మల్లయ్య గౌడ్ మాజీ ఎంపీటీసీ సోము నాయక్ మండల ప్రధాన కార్యదర్శి నల్గొండ




అనిల్. ఉపాధ్యక్షులు బద్రు నాయక్. బీజేవైఎం మండల అధ్యక్షులు చేలుపురి రాజు. శివరాత్రి రాజు పాడాల నాగరాజు. బత్తుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# పెంపుడు కుక్క దాడిలో గాయపడిన చిన్నారి








హుజూర్ నగర్,ఆగస్టు31,(నిజం చెపుతాం) పెంపుడు కుక్క దాడిలో చిన్నారి గాయపడిన ఘటన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని విశ్వతేజ ప్రైవేట్ పాఠశాలలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే బెల్లంకొండ విశ్వ వయస్సు 7సం"లు విశ్వతేజ పాఠశాలలో యూకేజీ చదువుతున్నాడు.పాఠశాలలోని పెంపుడు కుక్క చిన్నారిని గాయపరచడంతో చేతిపై తీవ్ర గాయాలు అయినట్లు తల్లిదండ్రులు తెలిపారు. గాయపడిన చిన్నారిని వైద్యం కోసం హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.పాఠశాలలో కుక్కలను ఎందుకు అనుమతించారు.అని తల్లిదండ్రులు యాజమాన్యాన్ని ప్రశ్నించగా వారు తమపై దురుసుగా ప్రవర్తించారని తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు

# విద్యార్థి మూడ్ పావని కి హెల్పింగ్ హ్యాండ్ గ్రూప్ ఆధ్వర్యంలో 13516 ఆర్థిక సాయం...

మహబూబాబాద్,జిల్లా ప్రతినిధి,ఆగస్టు, 31 (నిజం న్యూస్) కురవి మండలం బంచరాయితండ గ్రామానికి చెందిన ముడ్ పావని గత 20 రోజుల క్రితం విద్యను అభ్యసించడానికి బంచరాయితండ ప్రాథమిక పాఠశాలకు వెళ్తుండగా వెళ్తుండగా ద్విచక్ర వాహనం ఢీకొనగా ముడ్ పావని ఎడమ కాలు విరిగిపోయింది. నిరుపేద కుటుంబంలో జన్మించిన మూడ్ పావని పరిస్థితిని చూసి బంచరాయితండ హెల్పింగ్ హ్యాండ్. సభ్యులు గ్రహించి మూడ్ పావని కి 13516 రూపాయలు ఆర్థికంగా సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు మాట్లాడుతూ... బంచరాయితండ కోసం ఏర్పడిన హెల్పింగ్ హ్యాండ్ గ్రూప్ బంచరాయితండ లో ఆర్థిక సోమత లేని పేదింటి వారికి, నిరుపేద విద్యార్థులకు, పేదలకు సహా సహకారం అందించడంలో మా యొక్క హెల్పింగ్ హ్యాండ్ గ్రూపు ముందు ఉంటుందని తెలిపారు. గతంలో కూడా



బంచరాయితండ లో ఎన్నో మంచి కార్యక్రమాలు చేశాము అని అన్నారు. ముందు ముందు ఇంకెన్నో మంచి కార్యక్రమాలు మా హెల్పింగ్ హ్యాండ్ ఆధ్వర్యంలో చేస్తామని గ్రూప్ సభ్యులు తెలిపారు.

# నవ్యాంధ్రప్రదేశ్ అడ్వకేట్ క్లర్క్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం సమావేశం

కాకినాడ, ఆగస్టు 31 (నిజం ప్రతినిధి): కాకినాడ బార్ అసోసియేషన్ లో నవ్యాంధ్రప్రదేశ్ అడ్వకేట్ క్లర్క్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు సుబ్రహ్మణ్యం, నరహరిశెట్టి రవికృష్ణ, చెక్కపల్లి చంటి, ముప్పాళ్ళ సుబ్బారావు, గాదం సత్య ప్రభాకర్ రావు హాజరై ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. న్యాయవాదుల గుమాస్తాలకు ప్రభుత్వం తగిన రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని నవ్యాంధ్రప్రదేశ్ అడ్వకేట్స్ క్లర్క్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం స్పష్టం చేసింది. ఆదివారం కాకినాడ ఆడ్వకెట్ క్లర్క్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సీరియల శ్రీనివాస్ అధ్యక్షతన బార్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన సమావేశంలో గుమాస్తాలు ఎదుర్కొంటున్న సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, మరణానంతర లబ్ధి (డెత్ బెనిఫిట్) వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అంగులూరి సుబ్బయ్య మాట్లాడుతూ గుమాస్తాల జీవన స్థితిగతులు దయనీయంగా ఉన్నాయని, ప్రభుత్వం తీసుకొచ్చిన యాక్ట్ 13/92 ఆంధ్ర ప్రదేశ్ అడ్వకేట్స్ క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్ ను అమలు చేయడంలో ఉన్న లోపాలను తక్షణమే సరిదిద్దాలని డిమాండ్ చేశారు. మరణానంతరం కుటుంబ సభ్యులకు అందే ఆర్థిక సహాయం పెంచాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్ల భాస్కరరావు మాట్లాడుతూ గుమాస్తాల పిల్లల విద్య, కుటుంబ భద్రత కోసం ప్రత్యేక నిధి అవసరమని చెప్పారు. ప్రభాకర్



నాయుడు గుమాస్తాల సంక్షేమ నిధిని బలపరచడం కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కాకినాడ అసోసియేషన్ సెక్రటరీ డి. రాంబాబు, జాయింట్ సెక్రటరీ జి. ఎస్. ఆర్. కృష్ణ, కోశాధికారి యండూరి గోపి, సురేష్ వల్లభపురప్పు, తోగరముడి సుధాకర్, నక్కెడిమిల్లి నాగేశ్, చెండాడ నెరిక్షణారావు, పొతురాజు సంబశివారావు, దొమతొటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# బోటు క్లబ్ పార్కులో పురాతన నాణేల ప్రదర్శన

కాకినాడ, ఆగస్టు 31 (నిజం ప్రతినిధి): స్థానిక బోటు క్లబ్ ఉద్యానవన గ్రంథాలయం వద్ద వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో వద్దిపర్తి రాజేశ్వరరావు సహకారంతో పురాతన నాణేలు, వివిధ దేశాల కరెన్సీ నోట్ల ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా నాణేల సేకరణ కర్త రాజేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశంలో 18 ,19 శతాబ్దంలో చలామణిలో ఉన్న వెండి నాణాలు, దమ్మిడీలు, చిల్లు కానులు, రాగి నాణేలు , అర్ధనాలు, అణాలు, బేడలు, పావలా నానాలు ఇలా 72 దేశాలకు చెందిన నాణేలను సేకరించినట్లు తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ విశ్రాంతి జనరల్ మేనేజర్ ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ ఇటువంటి పురాతన నాణేలు, వివిధ దేశాల కరెన్సీ నోట్ల ప్రదర్శన వలన కొన్ని శతాబ్దాలుగా తెలుగు గడ్డను పాలించిన రాజవంశీకుల పరిపాలనలో చలామణి అయిన నాణాలను తిలకించే అవకాశం లభించిందన్నారు. పురాతన నాణేలు మన ప్రాచీన వారసత్వ సంపదగా నిలుస్తాయని



నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా నాణేల సేకరణ కర్త వటపర్తి రాజేశ్వరరావు ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ చింతపల్లి సుబ్బారావు , పసుమర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఊలపల్లిలో స్మార్ట్ కార్డుల పంపిణీ

తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు) చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... ఆగష్టు 31..నిజం చెపుతాం న్యూస్బిక్కవోలు మండలం ఊలపల్లిగ్రామంలో ఆదివారం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. సర్పంచ్ బండారు రమ్యశివ స్మార్ట్ రేషన్ కార్డులు అందజేసారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు బండారు శివ, మద్దూరి వీరబాబు పాల్గొన్నారు.



# నోటు పుస్తకాలు పంపిణీ..

కాకినాడ, ఆగస్టు 31 (నిజం ప్రతినిధి): రమణయ్యపేట అడబాల ట్రస్ట్ కార్యాలయంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు పుస్తకాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ రాజకీయాలను ప్రక్షాళన చేద్దామని, సుపరిపాలన అందిద్దామని, ప్రజా సేవలో తరిద్దామనే... ఆశలు, ఆశయాలతో పవన్ కళ్యాణ్ రాజకీయ రంగ ప్రవేశం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలనే తపన ఉన్న పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పంచాయతీ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారన్నారు. మంచి వ్యక్తిత్వం ,ఆలోచనా ధోరణి, లక్ష్యసాధన పట్ల స్పష్టత ఉన్న నాయకుడు పవన్ కళ్యాణ్ అని అడబాల తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది యనమల రామం, జీ. కృష్ణమోహన్, డాక్టర్ శిరీష, బుద్ధ రాజు



సత్యనారాయణ రాజు, ఎస్ .శ్రీ నగేష్ ,చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# హరికథ పితామహుడు ఆదిభట్ల

కాకినాడ, ఆగస్టు 31 (నిజం ప్రతినిధి): స్థానిక రమణయ్యపేట వద్ద జరిగిన కార్యక్రమంలో,సంగీతం, సాహిత్యం, నృత్యాల మేళవింపుతో హరికథ ప్రక్రియని సృజించి హరికథా పితామహుడిగా పేరుగాంచిన ఆదిభట్ల నారాయణ దాసు 1864 ఆగస్టు 31న అజ్జాడ గ్రామంలో జన్మించారని గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదిభట్ల జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు, సంస్కృతం, తమిళం, బెంగాలీ, హిందీ, ఉర్దూ, ఆంగ్లం ,అరబ్బీ, పారశీకం భాషలలో ప్రావీణ్యం సంపాదించడమే గాక అష్టావధానాలు చేశారన్నారు. తెలుగులోనూ, సంస్కృతంలోనూ వివిధ విషయాలపై శతాధిక గ్రంథాలు రచించిన మహా పండితుడన్నారు. కవిత్వం, సంగీతం, నాట్యం అనే మూడు రంగాలలోనూ తనకున్న ప్రతిభను జోడించి హరికథ అనే కళను అత్యున్నత శిఖరాలకు తీసుకువెళ్లారన్నారు. తన జీవితం మొత్తం తాను జన్మించిన తెలుగు గడ్డకు తన వంతు సేవ చేసిన ఆదిభట్ల



నారాయణదాసు నిరంతర స్మరణీయులని సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు, ఎస్. శ్రీ నగేష్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ఎస్. శ్రీ నగేష్, జి .కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ ర్యాలీని ప్రారంభించిన ఎస్పీ

కాకినాడ, ఆగస్టు 31 (నిజం ప్రతినిధి): పోలీసు సిబ్బంది, ప్రజలు సైక్లింగ్ను ఆరోగ్యకరమైన అలవాటుగా స్వీకరించాలని కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అన్నారు. ఆదివారం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, డీజీపీ హరీష్ గుప్తా ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఫిట్ ఇండియా ప్రారంభోత్సవం సందర్భంగా ఎస్పీ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఎస్పీ సైతం పాల్గొన్న ఈ సైకిల్ ర్యాలీ సర్పవరం కూడలి వరకూ వెళ్లి తిరిగి జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకున్నారు. శారీరక దృఢత్వం, ఆరోగ్యాన్ని ప్రోత్సహించడమే ఈ ర్యాలీ ముఖ్యఉద్దేశ్యమని ఎస్పీ తెలిపారు. వాహనాల వినియోగాన్ని తగ్గించడంలో, సుస్థిర జీవనశైలిని ప్రోత్సహించడంలో పోలీసు శాఖ పాత్రను బలోపేతం చేయడమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్పీ శ్రీనివాసరావు,



కాకినాడ ఎస్ఏపీవో మనిష్ దేవరాజ్ పాటిల్, ఎస్బీ డీఎస్పీ కేవీ సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ శ్రీహరి, కాకినాడ నగర, రూరల్ సీఐలు, ఎస్సైలు, ఆరలు, ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణంరాజుకి ఘన సత్కారం

కాకినాడ, ఆగస్టు 31 (నిజం ప్రతినిధి): సుదీర్ఘకాలం ఉపాధ్యాయుడిగా అద్భుతమైన సేవలందించిన భూపతిరాజు కృష్ణంరాజుని కాకినాడలోని ఆయన స్వగృహంలో రాష్ట్ర సమగ్రశిక్ష, కేజీబీవీ కార్యదర్శి డి.దేవానందరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. కృష్ణంరాజు ఎసీటీ(సెకెండ్ గ్రేడ్ టీచర్)గా కాకినాడ గ్రామీణం, పాముగుంట ఎంపీపీఎస్ పాఠశాల నందు ఉపాధ్యాయునిగా పనిచేసి ఆదివారంతో పదవీ విరమణ పొందారు. ఈయన విద్యాశాఖలో అనేక మంచి కార్యక్రమాలు చేసారు. తెలుగు సాహిత్యంలో ఈయన దిట్ట, కవి కూడా. అనేక విద్యార్థులు, ఉపాధ్యాయులకు కోచ్గా, గైడ్గా వ్యవహరించారు. పాఠశాలే ప్రపంచంగా విద్యార్థులే సర్వస్వంగా పనిచేసారు. పాఠ్యపుస్తకాల్లో ఉండే అంశాలతో పాటు భవిష్యత్తుకు ఉపయోగపడే పలు రకాల ప్రాజెక్టుల రూపకల్పనకు విద్యార్థుల్ని వెన్నుతట్టి ప్రోత్సహించిన ఘటన కృష్ణంరాజుకు దగ్గుతుందని పలువురు కొనియాడారు.




# కాళేశ్వరంపై పీసీ ఘోష్ నివేదిక ఓ డొల్ల రిపోర్ట్

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక రాజకీయ ప్రేరేపితమని, అదో డొల్ల రిపోర్ట్ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ నివేదిక న్యాయస్థానంలో నిలబడదని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 660 పేజీల నివేదికపై చర్చించేందుకు కేవలం అరగంట సమయం ఇవ్వడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. “ఇంత పెద్ద నివేదికపై అరగంటలో ఏం మాట్లాడగలం? ప్రజలకు వాస్తవాలు తెలియకుండా చేసే కుట్ర ఇది” అని ఆయన అన్నారు. ఇంత కీలకమైన అంశంపై మాట్లాడేందుకు కనీసం రెండు గంటల సమయం ఇవ్వాలని, ఎలాంటి అంతరాయం కలిగించవద్దని ఆయన డిమాండ్ చేశారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి...

-ఉద్యమకారుల మండల అధ్యక్షులు అడిదల వీరభద్రం.

బయ్యారం:ఆగస్టు.31.(నిజం చెపుతాం)ఆదివారం స్థానిక బాలాజీ పేట గ్రామములో పెద్దఎత్తున ఉద్యమకారులతొ పోస్ట్ కార్డుల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గుండగాని రామనాదం మండల ప్రదానకార్యదర్శి ఆధ్వర్యంలో జరిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సోమారపు వీరస్వామి రాష్ట్ర కార్యదర్శి,బయ్యారం మండల అధ్యక్షులు అడిదల వీరబద్రం,మహబుబాబాద్ జిల్లా బాద్యులు రంగశాయి పేట వాసి సురకంటి పద్మయ్యలు పాల్గొన్నారు.ముఖ్య అతిధిగా వీరస్వామి మాట్లాడుతూ ఈ పోస్టుకార్డు ఉద్యమ ముఖ్య ఉద్దేశం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ నిర్ణయం మెరకు రాహుల్ గాంధీకి ఫోస్టు కార్డు ద్వారా విన్నవించు విన్నపము గతంలో మీరు ఆరు గ్యారెంటీ లల్లో భాగంగా మా ఉధ్యమకారులకు
2023 కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో బాగంగా మెనోపెస్టోలో పెట్టి ఇచ్చిన హామీలను 250 చ.గజాల ఇంటి స్థలం భూమి మరియు 25000 వేల రూపాయల ఫెంక్షన్ అమలు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.
కావున ఆ హామీలను వెంటనే అమలు చేయాలని వీరస్వామి గుర్తుచేశారు.
ఇదే కాకుండా రాష్ట్ర కమిటీ తెలంగాణ ఉధ్యమకారుల ఫోరం డిమాండ్ ఏమనగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఒక



కమిటీ వేసి ఉధ్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులను జారీచేయాలి.
అదేవిధంగా జార ండ్ తరహాలో సంక్షేమ పథకాలల్లో నిదులు ఉధ్యమకారులకు 20/-శాతం బస్సుపాస్ దవాఖానలల్లో ఉచిత ట్రీట్మెంట్ రాయితీలు కల్పించాలనీ ఈ యొక్క ఫోస్టుకార్డులను పంపిణీ చేయడం జరిగిందనీ వారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో
పిట్టల వీరన్న,గుగులోత్,భీముడు
వేల్పుల యాలాద్రి,
ఎస్కె.జాని,
గ్రామ ఉధ్యమకారులు పాల్గొన్నారు.

# నిమ్స్‌లో చిన్నారులకు బ్రిటన్ వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత గుండె ఆపరేషన్లు

సోమాజిగూడ, ఆగస్టు 31(నిజం చెప్తాం): నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో పిల్లల కోసం బ్రిటన్ వైద్య బృందం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా హృదయ శస్త్రచికిత్స శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిమ్స్ డైరెక్టర్ డా. నగరి బీరప్ప తెలిపారు. ఈ శిబిరం సెప్టెంబర్ 1 నుండి 21, 2025 వరకు జరుగుతుందని పుట్టుకతో గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న పిల్లలను ఈ శిబిరంలో పరీక్షించి, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేస్తారు. ఈ శస్త్రచికిత్సలకు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా భరిస్తారని ఆయన వివరించారు. పాత భవనం మొదటి అంతస్తు సీటీవీఎస్ కార్యాలయం లో డా. అమరేష్ రావు, డా. ప్రవీణ్, డా. గోపాల్ లను మంగళ, గురు, శుక్రవారాలలో ఉదయం 8:00 గం. నుండి సాయంత్రం 4:00 గం. వరకు సంప్రదించగలరని, పేషెంట్లు వారి పూర్వపు రిపోర్టులు, %జు%




స్కాన్ రిపోర్టులు రెఫరెన్స్ కోసం తీసుకురావాలని ఆయన సూచించారు.

# స్థానిక సమస్యలపై 1, 2 తేదీలలో ధర్నాలు

**- ఈనెల 10 నుంచి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు**

**- ముఖ్య కార్యకర్తల సమావేశంలో జూలకంటి రంగారెడ్డి**

,మిర్యాలగూడ ఆగస్టు 31:స్థానిక సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1, 2 వ తేదీలో ఉమ్మడి జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పట్టణాల్లో ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని ప్రధానంగా సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు సిపిఎం ఆధ్వర్యంలో అనేక గ్రామాలలో పట్టణాలలో అధ్యయన యాత్రలు నిర్వహించామని యాత్రలో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులపై ఒత్తిడి తెచ్చేందుకు ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రాలలో జరిగే ధర్నాలకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని సూచించారు. పీడిత ప్రజల కోసం నాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి బిజెపి రాజకీయ ప్రయోజనాలు పొందేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. నాడు జరిగిన పోరాటం వాస్తవాలు ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఈనెల 10 నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆనాడు పోరాటంలో పాల్గొన్న పోరాట యోధులను కుటుంబ సభ్యులను



సానుభూతిపరులను గుర్తించి వారిని సన్మానించనున్నట్లు చెప్పారు. ఆ పోరాట చరిత్రను ప్రజలకు వివరించి చైతన్యపరిచేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యకర్తలు నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, మండల కార్యదర్శులు రవి నాయక్, వినోద్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు రెవిడాల పరశురాములు, అయూబ్, నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి, కరిమున్నిసా, దయానంద్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి, రమణ రెడ్డి, లక్ష్మీనారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీని విందుకు ఆహ్వానించిన జిన్ పింగ్ దంపతులు

చైనా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఆ దేశ అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, ఆయన అర్ధాంగి పెంగ్ లియువాన్ సాదర స్వాగతం పలికారు. టియాంజిన్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) శిఖరాగ్ర సదస్సుకు హాజరైన దేశాధినేతల గౌరవార్థం ఏర్పాటు చేసిన అధికారిక విందుకు మోదీని వారు ఆదివారం ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మోదీ.. జిన్‌పింగ్ దంపతులతో కరచాలనం చేసి, వారితో కలిసి ఫొటోలకు ఫోజులిచ్చారు. అనంతరం ఇతర ప్రపంచ నేతలతో కలిసి గ్రూప్ ఫొటో సెషన్ లో పాల్గొన్నారు. ఈ విందుకు ముందు, ప్రధాని మోదీ, అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య కీలక ద్వైపాక్షిక సమావేశం జరిగింది. సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతలను కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని ఇరువురు నేతలు ఈ భేటీలో ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. పరస్పర గౌరవం, ఉమ్మడి ప్రయోజనాలు, సున్నితత్వాల ప్రాతిపదికన సహకారాన్ని కొనసాగించాలని పునరుద్ఘాటించారు. ఈ సమావేశం ఎంతో ఫలప్రదంగా జరిగిందని, భారత్-చైనా సంబంధాల్లో సానుకూల పురోగతిని సమీక్షించామని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.రెండు రోజుల ఎస్సీవో సదస్సులో పాల్గొనేందుకు జపాన్ పర్యటన ముగించుకుని ప్రధాని మోదీ శనివారం చైనాలోని టియాంజిన్‌కు చేరుకున్నారు. తన పర్యటనలో భాగంగా, ఆయన చైనా పొలిట్‌బ్యూరో స్టాండింగ్ కమిటీ సభ్యుడు కాయ్ చీతో భేటీ అయి ఆర్థిక, రాజకీయ, ప్రజా సంబంధాలపై చర్చించారు. అలాగే, సదస్సు వేదికగా మయన్మార్, నేపాల్, మాల్దీవుల అధినేతలతోనూ ఆయన విడివిడిగా సమావేశమయ్యారు.
షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) 2001లో ఏర్పాటైన ఒక శాశ్వత అంతర్జాతీయ సంస్థ. ప్రస్తుతం ఇందులో చైనా, రష్యా, భారత్‌తో పాటు మొత్తం 10 సభ్య దేశాలు ఉన్నాయి.